మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగుళాంబ గద్వాల/నారాయణపేట



# దసరా వైభవంగా నిర్వహిస్తాం

● రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

**మహబూబ్‌నగర్ బ్యూరో,అక్టోబరు 21 ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్‌లో అంగరంగ వైభవంగా దసరా ఉత్సవాలు నిర్వహిస్తామని ఎక్సైజ్‌శాఖ మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. దసరా ఉత్సవ కమిటి ఆధ్వర్యంలో మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ఆర్య సమాజ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో దసరా ఉత్సవ కమిటి కార్య వర్గంతో కలిసి మంత్రి శ్రీనివాస్‌గౌడ్ ప్రెస్‌మీట్ నిర్వహించారు. మహబూబ్‌నగర్ దసరా ఉత్సవాలు రాష్ట్రంలోనే గొప్ప పేరు ఉన్నదన్నారు. గతంలో దసరా ఉత్సవ కమిటి సమావేశాల కోసం ఒక్కో ఏడాది ఒక్కోచోట ఏర్పాటు చేయాల్సిన పరిస్థితి ఉండే దని, ఇప్పుడు రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా మహబూబ్‌నగర్‌లో నిర్మించిన గణేష్ భవన్‌లో ఉత్సవ కమిటి సమావేశాలు ఏర్పాటు చేశామని తెలిపారు. మినీ ట్యాంక్ బండ్ వద్ద ఐలాండ్‌లో శాశ్వతంగా జమ్మిచెట్టు నాటి దసరా కట్టను నిర్మించడంతో పాటు శాశ్వతంగా ఉత్సవాలు, బాణాసంచా కార్యక్రమం అక్కడే కొనసాగుతుందన్నారు. దసరా రోజున ఆర్యసమాజ్ నుంచి ఊరేగింపు బయలుదేరి ఫ్లాటబావి, అశోక్ టాకీస్ చౌరస్తా మీదుగా ట్యాంక్ బండ్ ఐలాండ్ వరకు చేరుకుంటుందని తెలిపారు. ట్యాంక్ బండ్ వద్ద స్వరలహరి కల్చరల్ అకాడమి, దీప్తి శాస్త్రీయ నృత్య కళాశాలల ద్వారా పలు సాం స్కృతిక సంస్థల ద్వారా సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో దసరా ఉత్సవ కమిటి అధ్యక్షుడు డా. వి. మురళీధర్‌రావు, ప్రధాన కార్యదర్శి ముత్యాల ప్రకాష్, జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ రాజేశ్వర్‌గౌడ్, జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షుడు గోపాల్ యాదవ్, ముడా చైర్మన్ గంజి వెంకన్న, మున్సి పల్ చైర్మన్ కెసి నర్సింహులు, మున్సిపల్ వైస్ చైర్మన్ గణేష్, మార్కెట్ కమిటి వైస్ చైర్మన్‌గిరిధర్‌రెడ్డి, ధ్వజారోహణకుమార్, నాయకులు రాములు, చెరుకుపల్లి రాజేశ్వర్, లక్ష్మణ్, శివరాజ్, ప్రమోద్‌కుమార్, మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించి నివేదిక సమర్పించాలి

● రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి వికాస్ రాజ్



వీసీలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్, ఎస్పీ రక్షిత మూర్తి

**వనపర్తి ప్రతినిధి,అక్టోబర్ 21, ప్రభాత వార్త:** ఎన్నికల ప్రవర్తనా నియమావళి పై వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించి నివేదిక సమర్పించాలని రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి వికాస్ రాజ్ సూచిం చారు.శనివారం మధ్యాహ్నం హైదరాబాద్ నుండి జిల్లా ఎన్నికల అధికారులు,నోడల్ అధికారులతో ఎన్ని కల నిర్వహణ,సన్నద్ధత పై సమీక్ష నిర్వ హించారు.రాజకీయ పార్టీలకు అవస రమైన అనుమతులు అన్ని సింగిల్ విండో ద్వారా లభించే విధంగా చర్యలు తీసుకో వాలని చెప్పారు.మీడియా సర్టిఫికేషన్ అండ్ మానటరింగ్ కమిటీ కి వచ్చే దరఖా స్తులను సైతం ఎన్నిటికప్పుడు అనుమతులు మంజూరు చేసి రాజకీయ పార్టీలకు నమ్మ కాన్ని కల్పించాలని తెలిపారు.సి.విజిల్ యాప్ ద్వారా వచ్చే ఫిర్యాదులను నిబంధనల ప్రకారం పరిష్కరించడమే కాకుండా ప్రజల్లో విస్తృత ప్రచారం చేయాలని సూచించారు. సర్వైకల్ స్టాటిస్టిక్ టీం,ఫ్లయింగ్ స్క్వాడ్ ద్వా రా సీజ్ చేసిన రూపాయలు,అభరణాలు ఎన్నికలకు సంబంధం కానివి ఉంటే తగిన ఆధారాలు చూపిస్తే స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ (ప్రామాణిక నిర్వహణ పద్ధతి ప్రకా రం సీజర్ విడుదల కమిటీ (జిల్లా గ్రీవెన్స్) కమిటీ ద్వారా పంచనామా చేసి విడుదల చేయాలని సూచించారు. విడుదల చేసిన విషయాన్ని మీడియా ద్వారా పైతం ప్రచారం చేయాలని తెలియజేశారు.సీజ్ చేసే సమయంలో సంబంధిత వ్యక్తి కి ప్రామాణిక రశీదు ఇవ్వాలని ఆదేశించారు.సీజర్ కమిటీలో పోలీస్ సిబ్బంది మాఫ్టిలో ఉంటే సీజ్ చేసే సమయంలోవారి గుర్తింపు కార్డు ను విధిగా చూపించాలని ఆదేశించారు.కొత్త ఓటర్లకు ఎపిక్ కార్డులను పంపిణీ చేయా లని సూచించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో ఎన్నికల నియ మావళి పకడ్బందీగా అమ లు చేయడం జరుగుతుందని అన్నారు.కొత్తగా ఓటరు జాబి తాలో పేర్లు నమోదు చేసు కున్న దరఖస్తులు పరిష్కరించి కొత్త వారికి ఎపిక్ కార్డులు ముద్రించి పంపిణీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని రిటర్నింగ్ అధికారి నీ సూచిం చారు.జిల్లా ఎస్పీ రక్షిత కృష్ణమూర్తి.అదనపు రిటర్నింగ్ అధికారి ఎస్.తిరుపతి రావు,ఆర్డీవో పద్మావతి,అందరూ నోడల్ అధికారులు పాల్గొన్నారు.

పోలీస్ అమరవీరుల త్యాగాలు..

# చిరస్మరణీయం

▶▶ శాంతిభద్రతల పరిరక్షణ ధ్యేయంగా పోలీసుల కర్తవ్యం
▶▶ నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్



పోలీస్ అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పిస్తున్న దృశ్యం

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, అక్టోబర్ 21 ప్రభాత వార్త:** శాంతిభద్రతల పరిరక్షణ, దేశ సరిహద్దు రక్షణ కోసం విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పో యిన పోలీసుల అమరవీరుల సంస్మరణ దినోత సవం జిల్లాలో శనివారం ఘనంగా నిర్వహిం చారు. జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ హెడ్ క్వార్టర్స్‌లోని అమరవీరుల స్థూపం జిల్లా కల క్టర్ పి.ఉదయ్‌కుమార్, ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్, ఎఎస్పీ రామేశ్వర్, ఇతర పోలీస్ అధికారులు అమరవీరుల కుటుంబ సభ్యులతో కలిసి నివాళులర్పించారు. జిల్లా పోలీస్ యం త్రాంగం పోలీస్ సంస్మరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. దేశ రక్షణలో ప్రాణం కంటే విధి నిర్వహణ గొప్పదని చాటిన అమ రుల త్యాగాలు చిరస్మరణీయమని కొనియా డారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్స వంలో జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొనగా జిల్లా ఎస్పీ వైభవ్‌గైక్వాడ్ రఘునాథ్, పోలీస్ ఉన్నతాధికారులు, సిబ్బంది, పోలీస్ అమరవీరుల కుటుంబ సభ్యులు తదితరులు హజరై అమరవీరుల స్థూపం వద్ద పుష్పగుచ్చాలు ఉంచి నివాళు లర్పించారు. అనంతరం సాయుధ పోలీసులు అమరవీరులకు సలామి శస్త్ర ద్వారా గౌరవ వందనం సమర్పి ంచి, ఆయుధాలను తలకిందులుగా చేసి శోక్ శస్త్ర ద్వారా 2 నిముషాలు మౌనం పాటించి శ్రద్ధంజలి ఘటించారు. అనంతరం జిల్లాలో ఉన్న అమరవీరుల కుటుంబాలను ఆదుకుం టాం. పోలీసు అమరవీరుల కుటుంబ సభ్యుల సమస్య లను వెంటనే పరిష్కరించి అన్ని విధాల ఆదుకుంటా మని కలెక్టర్ పేర్కొన్నారు. నివాళుల అనంతరం పాలా ధికారి బాధిత కుటుంబ సభ్యుల దగ్గరకు వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసు కొని చెప్పిన సమస్యలను పరిష్కరించే దిశగా కృషి చేస్తానని భరోసా కల్పించారు. ఎలాంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకొని రావాలన్నారు. శాంతి భద్రతల పర్యవేక్షణలో 24 గంటలు నిరంతరం ప్రాణా లను సైతం లెక్క చేయ కుండా విధులను నిర్వహిస్తున్న పోలీసుల పాత్ర మరువ లేనిదని కలెక్టర్ తెలిపారు. జిల్లా లో పోలీసుల సంఖ్య తక్కువగా ఉన్నప్పటికి పకడ్బందిగా శాంతిభద్రతలను కాపాడుతున్నారని తెలిపారు. జిల్లాలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల కోసం పోలీస్ శాఖ నిర్వహిస్తున్న పాత్రపై ఆయన ప్రశంసలు వ్యక్తం చేశారు. పోలీస్ శాఖ సమన్వయంతో పనిచేస్తూ ఎన్నికలను శాంతియుత వాతావరణంలో నిర్వహించేందుకు కృషి చేస్తున్నామ న్నారు. పోలీస్ సంస్మరణ దినోత్సవం సందర్భంగా పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. పోలీస్ హెడ్ క్వార్టర్స్ నుంచి ప్రారంభమైన ర్యాలీ పట్టణంలోని పలు ప్రధాన రహదారుల నుంచి కొనసాగుతూ అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ పూర్తైంది. కార్యక్రమంలో పోలీస్ అమరవీరుల కుటుంబ సభ్యులతో పాటు అదనపు ఎస్పీలు సీహెచ్ రామేశ్వర్, టి.భరత్‌కుమార్‌లు, డీఎస్పీలు మోహన్‌కుమార్, సీఐలు, ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్

# ఘనంగా పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం

● పోలీసు అమరుల ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత మనందరిపై ఉంది : నారాయణపేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

**నారాయణపేట ప్రతినిధి,అక్టోబరు21 ప్రభాతవార్త:** విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీసులకు జిల్లా పోలీస్ యంత్రాంగం ఘనంగా నివాళులర్పించింది. శనివారం పోలీస్ అమరవీరుల సంస్మరణ దినో త్సవం సందర్భంగా జిల్లా ఎస్పీ కార్యాలయంలోని పరేడ్ మైదాం లోని అమరవీరుల స్థూపం వద్ద స్మృతి పరేడ్ నిర్వహించారు. పోలీస్ అమర వీరుల స్థూపం వద్ద జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బం ది పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. మొదట అమరవీరుల స్మృత్యర్థం సాయుధ బలగాలు పరేడ్, గార్డ్ ఆఫ్ హానర్ నిర్వహిం చారు. అనంతరం పోలీసు ఆయుధాలు కిందకు దింపి వందనం చేసి రెండు నిముషాలు పాటు మౌనం పాటించారు. గార్డ్ ఆఫ్ హానర్ పరేడ్ ఇంఛార్జిగా ఆర్ఐ శేఖర్‌బాబు వ్యవహరించారు. దేశ వ్యాప్తంగా ఈ ఏడాది విధి నిర్వహణలో అసువులు బాసిన 189 మంది అమర వీరుల పేర్లను అడిషనల్ ఎస్పీ (డిఎఆర్) నాగేంద్రుడు చదివి వినిపిం చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల రక్షణ కోసం పోలీసులు తరచు తమ ప్రాణాలను సైతం లెక్కచేయక విధులు నిర్వ హిస్తున్నారని, తీవ్రవాదం, ఉగ్రవాదం, అసాంఘిక శక్తులతో జరిగిన పోరాటాల్లో ఎంతో మంది పోలీసులు ప్రాణాలను కోల్పో యారని పేర్కొన్నారు. ప్రజారక్షణ కోసం, భవి ష్యత్తు తరాల కోసం, పోలీ సులు అహర్నిశలు తమ ప్రాణాలను లెక్క చేయకుండా విధులు నిర్వహిస్తున్నారన్నారు. ప్రస్తుత పరిస్థితులలో జిల్లాలో అధికార యంత్రాంగం ప్రశాంతంగా ఉన్నారని ఆనాటి పోలీసు త్యాగాల ఫలి తంగానే అన్నారు. ఎస్పీ యోగేష్ గౌతమ్ మాట్లాడుతూ 1959 అక్టో బరు 21న పోలీస్ బృందం సరిహద్దుల్లో విధులు నిర్వర్తిస్తుండగా చైనా రక్షణ బలగాలు సియాచెన్ భూభా గాన్ని ఆక్రమించేందుకు ప్రయత్నించడంతో సీఆర్పీఎఫ్ దళం హాట్ స్ప్రింగ్స్ ప్రాంతంలో ధీటుగా ఎదురొడ్డి పోరాడి పదిమంది భారత జవాన్లు ప్రాణాలు కోల్పోయారని ఆనాటి నుంచి దేశవ్యాప్తంగా విధి నిర్వహణలో అసు వులు బాసిన పోలీసులను స్మరిస్తూ, ప్రతి ఏడాది అక్టోబర్ 21న పోలీసు అమరవీరుల సంస్మరణ దినంగా పాటించడం జరుగుతుంద న్నారు. నిత్యం పోలీసులు చేస్తున్న పోరాటాల, వీరో చిత సాహస చర్యలను మనం చూస్తున్నామని, వీరందరూ తమ కుటుంబాన్ని, వ్యక్తిగత జీవితాలను త్యాగంచేసి దేశంలోని కోట్లాది మంది ప్రజల కోసం ఉద్యోగ నిర్వహణలో జీవితాలు అంకితం చేశారని అన్నారు. జిల్లా పోలీసులు ఎస్పీ కార్యాలయం నుండి చౌరస్తా మీదుగా సత్య నారాయణ చౌరస్తా నుండి న్యూ బస్టాండ్ నుండి సీనియర్ సిటిజన్ పార్కు నుండి జిల్లా పోలీస్ కార్యాలయం వరకు జోహార్ పోలీస్ అమరవీరులకు జోహార్ జోహార్ అంటూ వారికి నివాళులు అర్పిస్తూ జిల్లా కేంద్రంలో ఘనంగా ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో అద నపు ఎస్పీ (డిఎఆర్) నాగేంద్రుడు, డీఎస్పీలు కె. సత్యనారాయణ, వెంకటేశ్వర్‌రావు, సిఐలు రవిబాబు, రామ్‌లాల్, జనార్ధన్, రాజేందర్, ఎస్సై, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న జిల్లా పోలీసులు, మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్

# పోలింగ్ విధులపై సెక్టార్ అధికారులకు పూర్తి అవగాహన ఉండాలి

-జిల్లా ఎన్నికల శిక్షణ నోడల్ అధికారి నర్సింగ్‌రావు



అవగాహన కల్పిస్తున్న నోడల్ అధికారి

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, అక్టోబర్ 21, ప్రభాతవార్త:** పోలింగ్ రోజు ప్రారంభం నుంచి పూర్తయ్యేవరకు చేపట్టాల్సిన పనులపై సెక్టార్ అధికా రులకు సంపూర్ణ అవగాహన ఉండాలని ఎన్నికల శిక్షణ నోడల్ అధికారి డీఆర్డీఎ నర్సింగ్‌రావు సూచించారు. అప్పుడే సెక్టార్ అధికారులు తమ పరిధిలోని పోలింగ్ కేంద్రాల ప్రిసైడింగ్ అధికారులకు ఇతర ఎన్నికల సిబ్బందికి సరిగ్గా గైడ్ చేయగలుగుతారని చెప్పారు. శనివారం కలెక్ట్రేట్‌లోని సమావేశ మందిరంలో పోలింగ్ డే రోజు పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ పార్టీ నిర్వహించాల్సిన విధులపై సెక్టార్ అధికారులకు శిక్షణ కార్య క్రమం నిర్వహించారు. డెమో ఓటింగ్ మిషన్‌ల ద్వారా పోలింగ్ రోజు చేయాల్సిన విధులు, డాక్యుమెంటేషన్‌పై మాస్టర్ ట్రైనర్‌లు ప్రత్యక్ష అవ గాహన కల్పించారు. పోలింగ్ రోజు మాక్ పోలింగ్ అయిందో లేదో పరిశీ లించడం, మాక్ పోలింగ్‌లో నమోదైన ఓట్లను క్లీయర్ చేయడం, పోలింగ్ ను ప్రారంభించడం, ప్రతి రెండు గంటలకు ఒకసారి ఓటింగ్ శాతాన్ని తెలుపడం, పోలింగ్ ప్రారంభానికి ముందు పోలింగ్ జరుగుతున్న సంద ర్భంలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్‌లో ఏమైనా సాంకేతిక సమస్యలు ఉత్ప న్నమైతే తీసుకోవాల్సిన చర్యలు, పోలింగ్ పూర్తైన ఈవీఎంలకు సీల్ వేయడం, సంబంధిత పత్రాలు పూరించడం తదితర అంశాలను నోడల్ అధికారులకు కులంకషంగా వివరించారు. ఈ సందర్భంగా శిక్షణ నోడల్ అధికారి నర్సింగ్‌రావు మాట్లాడుతూ ఎన్నికల మార్గదర్శకాలు,పోలింగ్ విధులపై ప్రతి అధికారికి స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలన్నారు. అప్పుడే ఎన్నికల పోలింగ్ సజావుగా పూర్తయ్యేలా మానిటరింగ్ చేయగలు గుతారన్నారు. ఏమైనా సమస్యలు ఉత్పన్నమైతే సరైన రీతిలో పోలింగ్ అధికారులను గైడ్ చేస్తూ పరిష్కారం చూపుతారన్నారు. కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి కృష్ణ జిల్లా స్థాయి శిక్షకులు రాజశేఖర్‌రావు, చంద్రశేఖర్; మాస్టర్, ట్రైనర్లు తదితరులు ఉన్నారు.

# బిఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం

**దేవరకద్ర,అక్టోబరు21 ప్రభాతవార్త:** బిఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్య మవుతుందని బిఆర్ఎస్ దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. దేవరకద్రలో శనివారం బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల విస్తృత సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ఆల ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాతనే గ్రామాభివృద్ధి సాధ్యమైందన్నారు. ప్రజల, రైతుల తాగు, సాగునీటి కష్టాలు దూరమయ్యాయన్నారు. అభివృద్ధి కొత్త పుంతలు తొక్కిందన్నారు. అన్ని వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం అహర్నిశలు పాటు పడిందన్నారు. ప్రజా సంక్షేమమే ప్రభుత్వం తమ కర్తవ్యంగా భావించి ందన్నారు. గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా అభివృద్ధి గతంలో ఎంతో కుంటుపడిందన్నారు. ఇప్పుడు ఆ పరిస్థితి వచ్చే పరిస్థితి లేదని ఆయన స్పష్టం చేశారు. సరైన సాగునీరు లేక ఎంతో మంది రైతులు వలసబాట పట్టేవారన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతులు వలస వెళ్లడమే మానేశారన్నారు. అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని వచ్చే ఎన్నికల్లో ప్రజలు మళ్లీ బిఆర్ఎస్ పార్టీకే పట్టం కట్టాలన్నారు. అప్పుడే మరింత అభివృద్ధి చెందడానికి ఆస్కారం ఏర్పడుతుందన్నారు. బిఆర్ఎస్ ప్రభు త్వం అభివృద్ధి లక్ష్యంగా పెట్టుకుని పని చేసిందన్నారు.

**బిఆర్ఎస్ పార్టీలో చేరిక:** దేవరకద్రకు చెందిన కొండ విక్రంరెడ్డి ఎమ్మెల్యే ఆల సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. విక్రమ్‌రెడ్డికి శాలువా కప్పి ఎమ్మెల్యే స్వాగతం పలికారు. అలాగే కౌకుంట్ల మండలం దాసర్‌పల్లికి చెందిన చింతకుంట మండల బిజెపి పార్టీ ఉపాధ్యక్షుడు కిష్టారెడ్డి, మాజీ సర్పంచ్ ఎర్రశ్రీను, బోయ తిరుపతి నరసింహారెడ్డి, చిన్న వెంకటరెడ్డి, గొల్ల కురుమన్న, రాములు, నాగన్న, చిన్న వెంకటన్న, చిన్నయ్య, ప్రవీ ణ్‌తో పాటు మరి కొంతమంది బిజెపి కార్యకర్తలు ఎమ్మెల్యే ఆల వెంకటే శ్వర్‌రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారిని పార్టీ కండువా కప్పి ఎమ్మెల్యే ఆల స్వాగతం పలికారు. కార్యక్రమంలో జడ్పీటిసి అన్న పూర్ణ శ్రీకాంత్, ఎంపిపి రమా శ్రీకాంత్‌యాదవ్, వైస్ ఎంపిపి తుమ్మల సుజాత శేఖర్‌రెడ్డి, ముడా కార్యవర్గ సభ్యుడు కరణం రాజు, దేవరకద్ర, చిన్నచింతకుంట మండలాల బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు జెట్టి నరసింహారెడ్డి, హర్షవర్ధన్‌రెడ్డి, మాజీ అధ్యక్షుడు కురువ కెంగూరి శ్రీకాం త్ యాదవ్, దేవరకద్ర పిఎసిఎస్ ఛైర్మన్ నరెందర్‌రెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షుడుమున్నూరు బాలరాజ్,బీరప్పయ్య, దేవస్థానం ఛైర్మన్ శివా నంద్, నాయకులు కొండ భాస్కర్‌రెడ్డి, కొండ శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎంపి టిసిఉప్పిళ్లవెంకటరాములు, దొబ్బలి ఆంజనేయులు, యూత్ నాయకులు యుగెందర్‌రెడ్డి, రాధాకృష్ణ, సయ్యద్ జాకీ, చల్మారెడ్డి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

# కదం తొక్కిన కాంగ్రెస్...

- మాడ్గులలో కాంగ్రెస్ జోష్ - కసిరెడ్డికే తమ మద్దతంటున్న మాడ్గుల ప్రజానీకం



అంబేద్కర్, పూలే విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి ప్రజలకు అభివాదం చేస్తున్న నాయకులు

**కల్వకుర్తి, అక్టోబర్ 21 ప్రభాతవార్త:** బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేస్తే కేవలం బీఆర్ఎస్ పార్టీ నాయకులే బాగుపడుతారని, కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే సకల జనులు బాగుపడుతారని కల్వకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. కల్వకుర్తి నుంచి ఇప్పటికే మూడు సార్లు గెలుపొందిన అసమర్థ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌ను ఇంటికి సాగనం పాలని ఆయన పిలుపునిచ్చారు. కల్వకుర్తి నియోజకవర్గంలోని మాడ్గుల మండల కేంద్రంలోని వైకేఎస్ గార్డెన్‌లో నిర్వహించిన సమావేశానికి సీడ బ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితులు చల్లా వంశీచంద్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి, నాగర్‌కర్నూల్ జిల్లా జెడ్పీ వైస్ ఛైర్మన్ ఠాకూర్ బాలాజీసింగ్‌లు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కల్వకుర్తిలో కాంగ్రెస్ పార్టీ బలంగా ఉందని,ఎన్ని మోసాలు చేసిన సీఎం కేసీఆర్‌ను గద్దె దింపేందుకు కార్య కర్తలంతా కలిసి కట్టుగా పనిచేయాలన్నారు.జిల్లాలో ఎమ్మెల్సీగా ఉన్న తాను పూర్తి స్థాయిలో ప్రజలు, కార్యకర్తలకు సేవ చేయలేకపోయానని, అందుకే కాంగ్రెస్ పార్టీలో చేరానని స్పష్టం చేశారు. కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్‌లో మన ప్రాంతానికి తీరని అన్యాయం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇక్కడ ఎమ్మెల్యేగా గెలిచి నియోజకవర్గంలో ఎలాంటి అభివృద్ధి పనులు చేపట్టలేదని, గతంలో 2018 కంటే ముందు ఉన్న అభివృద్ధి పనులే ఉన్నాయని, ప్రతి గ్రామంలో రూ.50లక్షలతో సీసీ రోడ్లు మంజూరు చేయించినట్లు ఆయన తెలిపారు. అధిష్టానం నుంచి ఎమ్మెల్యే ఎలాంటి అభివృద్ధి పనులు తేవడం లేదని, 5 సంవత్సరాల పనులు కాలయాపనకే సరిపోయిందని కసిరెడ్డి విమర్శిం చారు. కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ పనులు గతంలో 50 కిలో మీటర్ల వరకు తాను వేగవంతంగా పనులు పూర్తి చేయించానని, మిగిలిపోయిన అరకిలో మీటర్ పనులు ఇప్పటి వరకు పూర్తి చేయడం లేదని ఆయన విమర్శించారు. కేసీఆర్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను మోసానికి గురి చేసిందని, తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని కల్వకుర్తిలో గెలిపించుకోవాలని ఆయన సూచించారు. కాంగ్రెస్ పార్టీకి అధికారంలోకి రాగానే గ్యాస్ సిలిండర్ రూ.500లకు అంద జేస్తామన్నారు. ప్రతి ఇంటికి గృహజ్యోతి క్రింద 200 యూనిట్లు ఉచితంగా కరెంట్, ఇల్లు లేని వారికి ఇంటి స్థలం ఉంటే రూ.5లక్షలు, రైతు భరోసా క్రింద ప్రతి సంవత్సరం కౌలు రైతుకు రూ.5వేలు, వ్యవసాయ కూలీలకు రూ.12వేలు, యువ వికాసం క్రింద విద్యార్థులకు రూ.5లక్షలు, విద్య భరోసా కార్డు ఇస్తుందన్నారు. అంతే కాకుండా చేయూత క్రింద రూ.4వేల ఫించన్, రూ.10లక్షల ఆరోగ్య శ్రీ భీమా అందజేస్తుందన్నారు. ప్రజలకు చేరవయ్యే విధంగా కాంగ్రెస్ పార్టీ మెనిఫెస్టోలో పథకాలను చేకూర్చింద న్నారు. అనంతరం పలువురు నాయకులు పార్టీలో చేరారు. అంతకు ముం దు మాడ్గుల మండలంలో భారీ ర్యాలీ నిర్వహించారు. మాడ్గుల మండ లంలో నిర్వహించిన సభ సక్సెస్ కావడంతో కాంగ్రెస్ శ్రేణుల్లో మరింత జోష్ పెరిగింది. మాడ్గుల మండల ప్రజానీకం మీ వెంటే మేమంటూ ముందుకు నడుస్తున్నారు. గ్రామంలోని అంబేద్కర్, పూలే విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీచంద్‌రెడ్డి పార్టీ అభ్యర్థి గెలుపుకు శ్రమిస్తున్న తీరు అందరికి ఆదర్శంగా నిలుస్తుంది. మాజీ ఎమ్మెల్యే వంశీబాటలోనే ఆయన అనుచర వర్గం సైతం కసిరెడ్డి గెలుపుకు నిరంతరంగా కష్టపడి పనిచేసి గెలిపించుకుంటామని ధీమా వ్యక్తం చేస్తున్నారు. 9 సంవత్సరాల పాలనలో బీఆర్ఎస్ ప్రభుత్వంతో అనేక రకాలుగా ఇబ్బందులు ఎదుర్కొన్నామని, మరోసారి బీఆర్ఎస్ అధికారంలోకి వస్తే ప్రజలందరు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని, ప్రజల్లో సైతం చైతన్యం వచ్చి రాష్ట్రంలో అధిష్టాన మార్పుకు అడుగులు వేస్తున్నారు. కసిరెడ్డి సభ విజయవంతం కావడంతో అధికార పార్టీ నాయకులకు కంటి మీద కునుకు లేకుండా పోతోంది. కార్యక్రమంలో మాడ్గుల మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.



ప్రచార కార్యక్రమంలో భాగంగా మహిళలతో కలిసి నడుస్తున్న కసిరెడ్డి నారాయణరెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి

# రైతులకు తప్పని కష్టాలు

● అదిగో ఇదిగో అంటున్న విద్యుత్ అధికారులు
● దెబ్బతింటున్న మిర్చి, మొక్కజొన్న తదితర పంటలు

**ఉండవెల్లి,అక్టోబరు 21 ప్రభాతవార్త:** మండల సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న గ్రామాలకు గతవారం నుండి కరెంటు అరకొ రగా వస్తుంది. దీనితో నీటి తడులు అందక మిర్చి, మొక్క జొన్న తదితర పంటలు దెబ్బతింటున్నాయి. రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని వాపోయారు. విద్యుత్ అధికా రులు పట్టించుకోవడం లేదని చరవాణిలో అధికారులకు విషయం తెలియజేస్తే అదిగో ఇదిగో అంటున్నారని రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎన్ని ప్రభుత్వాలు మారిన రైతుల తలరాతలు మాత్రం మార వని రైతులు అంటున్నారు. అవగాహన లేని రైతులు విద్యుత్ సమస్యలు ఎలా చూస్తారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకుని విద్యుత్ సరఫరా చేయాలని అధికారులను రైతులు కోరుతున్నారు.



మండల సబ్ స్టేషన్

# కాంగ్రెస్ పార్టీలో చేరిన మండల కేంద్రం ప్రజలు

**ఇటిక్యాల,అక్టోబరు 21 ప్రభాతవార్త:** మండల కేంద్రానికి చెందిన పలువురు నాయకులు, మహిళలు శనివారం శాంతినగర్‌లోని ఏఐసిసి కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్ ఆదేశాల మేరకు రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ దేవేంద్ర, మండల పార్టీ అధ్యక్షుడు రుక్మానందరెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కాంగ్రె స్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రజలకు ఆరు గ్యారంటీ పథకా లను ప్రవేశపెట్టి పేద ప్రజలను ఆదుకుంటుందని వివరించారు. వచ్చే నెలలో జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుండి ఎమ్మెల్యేగా సంపత్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. పార్టీలో చేరిన వారిలో కేశన్న, శివన్న, రఘుపతి, రవి, శేఖర్‌బాబు, కృష్ణయ్య, ఈశ్వరమ్మ, మరియమ్మ, మంగమ్మ, రామేశ్వరమ్మ, దేవరాజు అలాగే సీనియర్ నాయకులు జిల్లా మహిళా అధ్యక్షురాలు నాగశిరోమణి, పార్టీ పరిశీలకులు సందీప్‌కుమార్, సునిత, నాయకులు భాస్కర్, సంపత్, బుచ్చన్న తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీతిమ్మప్ప స్వామికి పూజలు



ఆలయానికి జంఖానాలు, టేబుళ్లు అందజేస్తున్న దృశ్యం

**మల్దకల్, అక్టోబరు 21 ప్రభాతవార్త:** ఆదిశిలా క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వరస్వామి దేవాలయంలో శనివారం సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. దేవాలయ ఈఓ సత్య చంద్రారెడ్డి ఆధ్వర్యంలో పట్వారి అరవిందరావు, దేవాలయ సిబ్బంది భక్తులకు అందుబాటులో ఉండి సేవలందించారు. మల్దకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అధ్యాపకులుగా పని చేస్తున్న లక్ష్మీనారాయణ శైలజ గుమ్మడం వాస్తవ్యులు స్వామివారి భక్తులకు భోజన సౌకర్యార్థం ఐదు స్టీల్ టేబుళ్లు, ఆరు జంఖానాలు దేవాలయానికి బహూకరించారు. ఈ సందర్భంగా వారికి ఆలయ నిర్వాహకులు, అర్చకులు స్వామివారి శేషవస్త్రంతో సన్మానం చేశారు. అలాగే దేవాలయానికి వచ్చిన భక్తులకు శేషంపల్లి ధర్మారెడ్డి కుమారుడు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయగా అర్చకులు, పూజారులు పూజలు నిర్వహించి భక్తులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా శేషంపల్లి ధర్మారెడ్డి కుమారుడిని స్వామివారి శేషవస్త్రంతో సత్కరించారు. కార్యక్రమంలో అర్చకులు మధుసూధనాచారి, పట్వారి అరవిందరావు, చంద్రశేఖర్‌రావు, రామచంద్రారెడ్డి, వీరారెడ్డి పాల్గొన్నారు.

## మక్తల్‌కు రానున్న మందకృష్ణ మాదిగ



కరపత్రం విడుదల చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

**మక్తల్, అక్టోబరు 21 ప్రభాతవార్త:** నవంబరు 7వ తేదీన మాదిగల విశ్వరూప మహాసభ విజయవంతం చేయడం కోసం మక్తల్ నియోజకవర్గంలో కరపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఈనెల 30న మక్తల్ నియోజకవర్గానికి మందకృష్ణమాదిగ రానున్నట్లు తెలిపారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాధనకై వచ్చే శీతాకాల పార్లమెంటు సమావేశాల్లోనే ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించాలని ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పి వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ ఈనెల 20 నుంచి మాదిగల విశ్వరూప రథయాత్ర ఆదిలాబాద్ నుంచి హైద్రాబాద్ వరకు అన్ని జిల్లాలకు విచ్చేస్తున్నారన్నారు. అందులో భాగంగా ఈనెల 30వ తేదీన మక్తల్ నియోజకవర్గానికి రానున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలోని అన్ని మండల ఇంఛార్జిలు, ఎమ్మార్పీఎస్ నాయకులు, కుల సంఘాల నాయకులు పాల్గొని విజయవంతంచేయాలని కోరారు. కార్యక్రమంలో ఎంఎస్‌పి ఇంఛార్జి మంద నర్సింహ మాదిగ, ఎంఎస్‌పి జిల్లా అధ్యక్షుడు గుడిసె వెంకటయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా కర్రెప్ప అలియాస్ కళ్యాణ, ఎస్సీ ఉపకులాల ఉమ్మడి జిల్లా ఇంఛార్జి గద్దం కృష్ణయ్య, ఎస్సీ ఉప కులాలనారాయణపేట జిల్లా ఇంఛార్జి చల్ల వెంకటేష్, తాలూకా ఇంఛార్జి ఆటో నారాయణ, మక్తల్ మండల ఇంఛార్జి భీమేష్, తేజ, మాగనూరు మండల ఇంఛార్జి మణిగిరి కృష్ణ, కృష్ణ మండల నాయకులు యర్బాప్, రంగప్ప పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసిన విజెఆర్ ఫౌండేషన్ అధినేత వర్కటం జగన్నాథ్‌రెడ్డి



విజెఆర్ ఫౌండేషన్ అధినేత వర్కటం జగన్నాథ్‌రెడ్డి

**మక్తల్, అక్టోబరు21 ప్రభాతవార్త:** భారత రాష్ట్ర సమితి పార్టీకి విజెఆర్ ఫౌండే షన్ అధినేత వర్కటం జగన్నాథ్‌రెడ్డి రాజీనామా చేశారు. మక్తల్ అసెంబ్లీ స్థానం మళ్లీ సిట్టింగ్ ఎమ్మెల్యేకే కేటాయించడంతో రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. రాజీనామా పత్రాన్ని అధిష్టానానికి పంపించినట్లు తెలిపారు. వెను కబడిన మక్తల్ ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకునేందుకు త్వరలో ఒక జాతీయ పార్టీనుండిఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో ఉంటానని మక్తల్ ప్రజల ఆశీర్వాదాలు అందించాలని కోరారు.

## కొండ ప్రశాంత్‌రెడ్డికి ఘన సన్మానం



**దేవరకద్ర, అక్టోబరు21 ప్రభాతవార్త:** దేవరకద్రలో శుక్రవారం రాత్రి టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి కొండ ప్రశాంత్‌రెడ్డికి దుర్గామాత మండపం నిర్వహకులు ఘనంగా సన్మానించారు. దుర్గామాత పూజా కార్యక్రమానికి హాజరైన ప్రశాంత్‌రెడ్డికి నిర్వహకులు ఈ సన్మానం చేశారు. ఈ సందర్భంగా దుర్గామాత అమ్మవారికి ప్రశాంత్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవిశరన్నవరాత్రి వేడుకలలో భాగంగా ఆయన ఈ దుర్గామాత పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం అమ్మవారి తీర్థప్రసాదాలను ప్రశాంత్‌రెడ్డి స్వీకరించారు. ఈ కార్యక్రమంలో దుర్గామాత మండలం నిర్వహకులతో పాటు కేపీఆర్ యూత్ అధ్యక్షుడు రాజు, మణిదీప్, అంజి తదితరులు పాల్గొన్నారు.

## అంజనేయస్వామి దేవస్థానంలో దుర్గామాతకు పూజలు



**దేవరకద్ర, అక్టోబరు21 ప్రభాతవార్త:** దేవరకద్రలోని శ్రీ ప్రసన్నాంజనేయస్వామి దేవస్థానంలో కొలువుదీరిని దుర్గామాత అమ్మవారికి శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. సరస్వతీదేవి అలంకరణలో అమ్వవారు భక్తులకు దర్శనమిచ్చారు. దేవిశరన్నవరాత్రి వేడుకల సందర్భంగా గత కొన్ని రోజులుగా దేవాలయంలోని దుర్గామాతఅమ్మవారికి పలుపూజా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. అందులో భాగంగానే ఈపూజలు నిర్వహించారు. అర్చకుడుశ్రీనివాస చారి, ప్రాణేశ్‌చారి సంజీవ్‌చారిల అధ్వర్యంలోఈ పూజలను భక్తులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ విధంగా దేవస్థానంలో దుర్గామాత అమ్మవారకి దాదాపు 9 రోజుల పాటు సాంప్రదాయ రీతిలో పూజలు చేయడానికి దేవస్తా నంలో అన్నిఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ విస్తృతస్థాయి ప్రచారం

**భూత్పూర్, అక్టోబర్ 21, ప్రభాతవార్త :** మరో నలభై రోజుల్లో జరిగే అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా అధికార పార్టీ బీఆర్ఎస్ తన ప్రచారాన్ని విస్తృతంం చేసింది. పార్టీ నాయకులు తమ ప్రాంతాలను జల్లెడపట్టినట్లు ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నారు. ఎంపిపి కదిరే శేఖర్‌రెడ్డి మద్దిగట్లలో గత నాలుగైదు రోజులుగా ఇంటింటి ప్రచారం చేస్తున్నారు. మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్ తన మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డులలో విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. శనివారం పార్టీ సీనియర్ నాయకులు నారాయణ గౌడ్, మురళిధర్ గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, మేకల సత్యనారాయణలతో పాటు ముడా డైరెక్టర్ సత్తూర్ చంద్రశేఖర్‌గౌడ్ ఇతర నాయకులు నాలుగు, పదో వార్డులలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

# కరుణించమ్మా..కనకదుర్గామ్మా..!

**-భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్న దేవిశరన్నవరాత్రి వేడుకలు**



**దేవరకద్ర, అక్టోబరు21 ప్రభాతవార్త:** దేవరకద్ర మండలంలో దేవిశరన్నవరాత్రి వేడుకలు శనివారం ముమ్మరంగా కొనసాగాయి. ఆయా గ్రామాలలో ప్రత్యేకంగా ముస్తాబు చేసిన మండపాలలో కనకదుర్గ అమ్మ వారిని ప్రతిష్టించి గత కొన్ని రోజులుగా ప్రత్యేక పూజలు చేస్తున్నారు. ఈ సందర్భంగా దేవరకద్ర, లక్ష్మీపల్లి కనకదురామాత, కౌకుంట్లలోని ఆల యాలలో అమ్మవారు ప్రతిరోజు వివిధ అలంకరణలలో భక్తకోటికి దర్శనమిస్తున్నారు. దాదాపు 9 రోజుల పాటు అమ్మవారిని సాంప్రదాయ రీతిలో పూజలు చేయడానికి ఆయా గ్రామాలలో అన్ని ఏర్పాట్లు చేశారు.

**దేవరకద్రలో వాసవీమాత అలయంలో:** దేవరకద్రలో వాసవిమాత అలయంలో దేవిశరన్నవరాత్రి వేడుకలలో భాగంగా దుర్గామాత అమ్మవారు శనివారం వెంకటేశ్వరస్వామి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చింది. ఈ సందర్భంగా అమ్మవారికి అభిషేకం కార్యక్రమంతో పాటు పలు పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ దేవాలయంలో కూడ ప్రతి రోజు అమ్మవారు వివిద అలంకరణలో భక్తులకు దర్శనమిస్తున్నారు. అలాగే



లక్ష్మీపల్లిలో దుర్గామాతకు పూజలు చేస్తున్న భక్తులు



వాసవీమాత అలయంలో దుర్గామాతకు పూజలు చేస్తున్న భక్తులు

కుంకుమార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. దేవస్థానం పూజారి హరిశంకర్‌శర్మ అధ్వర్యంలో జరిగిన పూజా కార్యక్రమాలలో దేవస్థానం చైర్మెన్ కల్వకన్నయ్యశెట్టి, గుద్దేటి మంజుల రాణి, హరికాంత్‌లతో పాటు స్థానిక ఆర్యవైశ్యులు అధికసంఖ్యలో పాల్గొన్నారు. దేవిశరన్నవరాత్రి పర్వదిన వేడుకల సందర్భంగా దేవరకద్రలోని పోచమ్మగుడి వద్ద ప్రతిష్టించిన దుర్గామాత అమ్మవారు అలంకణలో భక్తులకు దర్శనమిచ్చారు. ప్రతి రోజు దుర్గామాత అమ్మవారు ఈ వివిధ అలంకరణలో దర్శనమిస్తున్నారు. దీనికి గాను స్థానిక పోచమ్మగుడి వద్ద మండపాన్ని ఏర్పాటు చేసి సర్వాంగసుందరంగా అలంకరించారు. ఈ సందర్భంగా పూజలో పాల్గొని దుర్గామాత మండపం నిర్వహకులను టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి కొండ ప్రశాంత్‌రెడ్డి అభినందించారు.

**లక్ష్మీపల్లిలో సరస్వతీదేవి అలంకరణలో:** దేవరకద్ర మండలం లక్ష్మీపల్లిలోని శ్రీ కనకదుర్గాదేవి ఆలయంలో దేవిశరన్నవరాత్రి వేడుకల సందర్భంగా దుర్గామాత అమ్మవారు శనివారం సరస్వతిదేది అలంకరణలో దర్శనమిచ్చింది. ఈ కార్యక్రమంలో నిర్వహకులు మొసలి ప్రతాప్‌రెడ్డి, పుష్పలత దంపతులతో పాటు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు. కౌకుంట్లలో దుర్గామాత అమ్మవారు అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. మఠం సురేశ్‌స్వామి అమ్మవారికి పలు పూజలు నిర్వహించారు. అలాగే కుంకుమార్చన పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా గ్రామాలకు తరలుతున్న లిక్కర్?

**పట్టించుకోని నారాయణపేట ఎక్సైజ్ అధికారులు**



కృష్ణ చెక్‌పోస్టు దగ్గర పట్టుబడిన మద్యం (ఫైల్)

**నారాయణపేట ప్రతినిధి, అక్టోబరు21 ప్రభాతవార్త:** జిల్లాలో పెద్ద ఎత్తున ఈ ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించి వైన్స్‌ల్లో బ్లాక్‌చేస్తూ రూలింగ్ పార్టీ క్యాండిడేట్లు పెద్ద ఎత్తున గ్రామాలకు మందును తరలిస్తున్నారు. ముఖ్యంగా మక్తల్ మండల కేంద్రంలో స్థానిక ఎస్సై సహకారంతో పెద్ద ఎత్తున మందును తరలిస్తున్నారని ఆరోపణలు కోకొల్లలుగా ఉన్నాయి. కొందరు టిఆర్ఎస్ కాంటాక్ట్ గ్రౌండ్ వర్క్ చేస్తున్నట్లు తెలుస్తుంది. ఎన్నికల ముందు ఓటర్లకు పంచేందుకు వీలుగా వైన్ షాపుల్లో భారీ మొత్తంలో లిక్కర్ బ్లాక్ చేస్తున్నారు. వీలును బట్టి ఊళ్లకు తరలించి బెల్టు షాపుల్లో నమ్మకస్తులైన రైస్ మిల్లులు, గోడౌన్లలో వ్యవసాయ క్షేత్రాలవద్ద డబ్బు దాస్తున్నారు. అంతేకాకుండా మండలంలోని దాదాపుగా ఇసుక అక్రమ రవాణాలో కోట్లు సంపాదించిన కొందరి ఇళ్లలో పెద్ద ఎత్తున మందును డంపు చేసినట్లు తెలుస్తుంది. ఏదేమైనప్పటికి జిల్లా వ్యాప్తంగా ఎక్సైజ్ శాఖ అధికారులు అధికార పార్టీ కనుసన్నల్లో పని చేస్తున్నారని బలమైన ఆరోపణలు ఉన్నాయి. మరీ ముఖ్యంగా నియోజకవర్గ కేంద్రంలో కర్ణాటక బార్డర్‌లో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టు దగ్గర నిత్యం మద్యం పట్టుపడుతూ ఉన్న అరకొర బయట పెడుతూ అందిన కాడికి దోచుకుంటున్నారనే ఆరోపణలు ఉన్నాయి. అదేవిధంగా గతంలో పనిచేసిన ఎస్పీ సహకారంతో ఈఎస్ఐ పెద్ద ఎత్తున అక్రమాలకు పాల్పడినట్లు ఆరోపణలు ఉన్నాయి. సిఐను బదిలీ చేయడంలో కూడా ఈయన పెద్ద ఎత్తున చేతివాటం ప్రదర్శించినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఏదేమైనా ఆ అధికారిపై నూతన ఎస్పీ చర్యలు తీసుకుంటారా లేదా అని మక్తల్ నియోజకవర్గ ప్రజలు వేచి చూస్తున్నారు.

# ఆల సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరికలు

**భూత్పూర్, అక్టోబర్ 21, ప్రభాతవార్త:** దేవరకద్ర ఆల వెంకటేశ్వర్‌రెడ్డి సమక్షంలో శనివారం భూత్పూర్ మున్సిపాలిటీ నాల్గొ, పదో వార్డులకు చెందిన పలువురు ఇతర పార్టీల కార్యకర్తలు, పలువురు యువకులు బీఆర్ఎస్‌లో చేరారు. వీరికి ఎమ్మెల్యే ఆల గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తమ ప్రాంత అభివృద్ధి సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే ఆల వల్లనే సాధ్యమవుతందని బీఆర్ఎస్‌లో చేరినట్లు వారు తెలిపారని ఎమ్మెల్యే ఆల పేర్కొన్నారు. కల్లబొల్లి మాటలు చెప్పే కాంగ్రెస్ మాటలు నమ్మవద్దని, తెలంగాణ పట్ల సవతి ప్రేమ చూపే బీజేపీల మాటలను నమ్మి మోసపోవద్దని అన్నారు. అభివృద్దే ధ్యేయంగా పనిచేసే బీఆర్ఎస్ పార్టీకి రాబోయే ఎన్నికల్లో మద్దతు తెలిపి మూడోసారి గెలిపించాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. బీఆర్ఎస్‌లో చేరిన వారిలో గద్దం స్వామి, దొబ్బలి రవి, గద్దం చెన్నయ్య, ఈశ్వర్, గద్దం చిన్న, మండి అంజి, గద్దం బాలు, గద్దం రాజు, దొబ్బలి నాగరాజు, గద్దం శంకర్, రాంచంద్రయ్య, పవన్, శివ, వంశీ, నరసింహ తదితరులు ఉన్నారు. ఈకార్యక్రమంలో ముడా డైరెక్టర్ సత్తూర్ చంద్రశేఖర్‌గౌడ్, పార్టీ నాయకులు సత్తూర్ నారాయణగౌడ్, టి మురళిధర్‌గౌడ్, తూము శ్రీనివాస్‌రెడ్డి, బోరింగ్ నర్సింహులు, మేకల సత్యనారాయణ, గద్దం ప్రేమ్‌కుమార్, గద్దం రాములు, సత్తూర్ సురేష్‌గౌడ్, గద్దం యాదయ్య, గద్దం డీలర్ నర్సింహా, దొబ్బలి శ్రీశైలం, వి. యాదయ్య, గద్దం శ్రీనివాసులు, గద్దం బీమాస్వామి, వీ రమేష్, మాల విఠల్‌దాస్ వెంకటేష్, గద్దం నర్సింహ్మా, మునయ్య, గద్దం మునిస్వామి తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే ఆల సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరుతున్న యువకులు, ఇతర పార్టీల కార్యకర్తలు

# దేవరకద్రలో ఊపందుకున్న బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారం

**- ప్రజాప్రతినిధులు, నాయకుల సుడిగాలి పర్యటన**



దేవరకద్రలో ప్రచారం చేస్తున్న నాయకులు

**దేవరకద్ర, అక్టోబరు 21 ప్రభాతవార్త:** దేవరకద్ర మండలంలో శనివారం బీఆర్ఎస్ నాయకులు ముమ్మరంగా ప్రచారం చేస్తున్నారు .ప్రజాప్రతినిధులు, నాయకులు సుడిగాలి పర్యటన చేస్తున్నారు. ఇంటింటికి తిరిగి తమకే ఓట్లు వేయమని అభ్యర్థిస్తున్నారు. గత రెండు రోజులుగా ఈ ప్రచారాన్ని చేస్తున్నారు. మండలంలోని ఆయా గ్రామాలలో పార్టీ నాయకులు ముమ్మరంగా తిరుగుతూ ప్రచారం చేస్తున్నారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ఓట్లేసి గెలిపించాలని ఓటర్లను కోరుతున్నారు. దేవరకద్రలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు జెట్టినరసింహ్మారెడ్డి, వ్యవసాయ మార్కెట్ చైర్మెన్ విజయవెంకటేశల అధ్వర్యంలో ప్రచారం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో వీరప్పయ్య దేవస్థానం చైర్మెన్ శివానంద్, పార్టీ పట్టణ అధ్యక్షుడు మున్నూరు. బాల్‌రాజ్, నాయకులు కొండ భాస్కర్‌రెడ్డి, దొబ్బలి అంజనేయులు, జగన్, మెడికల్‌షాపు రాము, యుగేందర్‌రెడ్డి, చల్మారెడ్డి, రాధాకృష్ణ, నరేశ్‌లతో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొంటున్నారు. పార్టీ చేపట్టిన ప్రజాసంక్షేమపథకాలను ప్రజలకు వివరిస్తున్నారు.

**మాజీ ఎంపీటీసీ అధ్వర్యంలో:** దేవరకద్రలోని అంబేద్కర్‌నగర్‌లో శనివారం బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. స్థానిక మాజీ యంపీటీసీ ఉస్కిళ్ళ వెంకట్రాములు అధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఈ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఇంటింటికి తిరిగి తమకే ఓట్లు వేయమని అభ్యర్థించారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డికి అత్యధికంగా ఓట్లేసి గెలిపించాలని ఓటర్లను కోరారు. పార్టీ చేపట్టిన ప్రజాసంక్షేమపథకాలను, ఎన్నికల మెనిఫెస్టోను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు జెట్టినరసింహ్మారెడ్డి, వీరప్పయ్య దేవస్థానం చైర్మెన్ శివానంద్, పార్టీ పట్టణ అధ్యక్షుడు మున్నూరు బాల్‌రాజ్ ,వెంకటేశ్, బాలస్వామినాయకులు కొండభాస్కర్‌రెడ్డి, జగన్, మెడికల్‌షాపురాము, యుగేందర్‌రెడ్డి, చల్మారెడ్డి, రాధాకృష్ణ, నరేశ్, సయ్యద్‌గౌస్, జకీలతోపాటుఎ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

**గ్రామాలలో నేతల ప్రచారం:** దేవరకద్ర మండలంలోని వెంకటాయపల్లిలో శనివారం సర్పంచ్ సక్కరి అంజనేయులు అధ్వర్యంలో, జీనరాలలో సర్పంచ్ శ్యాసుందర్‌రెడ్డి, కౌకుంట్లలో యంపీటీసీ కిష్టన్న, తుమ్మలి శేఖర్‌రెడ్డిల అధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. బస్వాపూర్‌లో సర్పంచ్ హన్మంతు అధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. అలాగే లక్ష్మీపల్లి, పెద్దగోప్లాపూర్‌లలో కూడ బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మా లక్ష్మన్నే గెలవాలి మళ్లీ కెసిఆర్ సీఎం కావాలి

**అభివృద్ధి వైపే ఉంటామంటూ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరికలు**

**మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబరు 21 ప్రభాతవార్త:** గత పదేళ్లుగా జరుగుతున్న అభివృద్ధి సంక్షేమం ఆగొద్దన మళ్లీ మా లక్ష్మన్నే గెలవాలని కెసిఆర్ మళ్లీ సీఎం కావాలని ఆకాంక్షిస్తూ నిరంతరంగా టిఆర్ఎస్ పార్టీలోకి చేరికలు కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా చెన్నారెడ్డిపల్లె, కేశవరావు పల్లెకు చెందిన వివిధ పార్టీల నాయకులు బిఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. గతంలో ఏ పార్టీలు ఇంత అభివృద్ధి చెందలేదని, ప్రతి ఇంటికి చేరిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఏ పార్టీలో చేరుతున్నట్లు చెప్పారు. ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ మొన్న జరిగిన సీఎం సభకు జడ్చర్ల పట్టణంతో పాటు వివిధ మండలాల నుంచి వేలాదిగా తరలి వచ్చారని, ప్రజలంతా కెసిఆర్ వెంటే ఉన్నారని చెప్పడానికి అదే నిదర్శనం అన్నారు. లక్ష మెజార్టీ సాధించే దిశగా ప్రతిఒక్క కార్యకర్త నాయకులు కృషి చేయాలని కోరారు. సంక్షేమ పథకాలు, అభివృద్ధి పథకాలు అన్ని కొనసాగాలంటే మళ్లీ కెసిఆర్ ప్రభుత్వమే రావాలని, ప్రతి ఒక్క కార్యకర్త జడ్చర్ల నియోజకవర్గంలోనూ లక్ష్య మెజార్టీ సాధించే దిశగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.



పార్టీలో చేరిన నాయకులతో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

## ఆర్డీఎస్ సాగునీటిని పరిశీలించిన ఎమ్మెల్సీ



ఆర్డీఎస్ సాగునీటిని పరిశీలిస్తున్న ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి

**ఉండవెల్లి, అక్టోబరు 21 ప్రభాతవార్త:** మండల పరిధిలోని జల్లాపూర్ గ్రామ సమీపంలో జూరాల లింక్ కెనాల్ కాల్వను ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి పరిశీలించి అధికారులను ఈఈ, డీఈ, ఏఈ కలిసి రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని ఎమ్మెల్సీ అధికారులకు ఆదేశించారు. కార్యక్రమంలో రైతులు, అధికారులు పాల్గొన్నారు.

## అక్షరాస్యతపై అవగాహన సదస్సు



అక్షరాస్యతపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

**కృష్ణ, అక్టోబరు21 ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ మాగనూరు బ్రాంచ్ వారి ఆధ్వర్యంలో కున్సి విలేజ్‌లో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన సదస్సు నిర్వహించారు. అవగాహన సదస్సులో ఎంవి రూరల్ ఫోక్ ఆర్ట్ ఆర్గనైజేషన్ పాటల ద్వారా బుర్రకథ ద్వారా నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా బ్యాంకు సేవలపై సామాజిక భద్రత పథకాలు పిఎంజెజెబివై, పిఎంఎస్‌బివై, అటల్ పెన్షన్ యోజన, జనరల్ ఇన్సూరెన్స్ పథకాలు నగదు రహిత లావాదేవీల మీద రైతు రుణాల మీద అవగాహన నిర్వహించారు. సైబర్ మోసాల పట్ల జాగ్రత్త వహించాలని బుర్రకథ రూపంలో విజయ్ తెలిపారు. కార్యక్రమంలో రీజినల్ మేనేజర్ రవికిశోర్‌రెడ్డి, ఎఫ్ఎల్‌సి కౌన్సిలర్ జి. సురేష్‌రెడ్డి, బ్యాంకు మేనేజర్ సుమన్, ఫీల్డ్ ఆఫీసర్ ప్రణయ్ కుమార్, సర్పంచ్ ఆంజనేయులుగౌడ్, ఎంపిటిసి రామచందర్, గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా ముదిరాజుల బతుకమ్మ సంబరాలు



**భూత్పూర్, అక్టోబర్ 21, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర పండుగ బతుకమ్మ సంబరాలను ముదిరాజ్ మహిళలు, బాలికలు శుక్రవారం రాత్రి స్థానిక శ్రీరామలింగేశ్వరాలయం(శివాలయం)లో ఘనంగా నిర్వహించారు. ముదిరాజ్ కమ్యూనిటీకి చెందిన వందల సంఖ్యలో మహిళలు, బాలికలు తీరొక్క పువ్వులతో బతుకమ్మలను తయారు చేసి ఊరేగింపుగా శివాలయం వద్దకు చేరి బతుకమ్మల చుట్టూ బొడ్డెమ్మలు, కొలాట పాటలు పాడుతూ సంబరాలు నిర్వహించారు. పట్టణ కేంద్రానికి చెందిన ముదిరాజ్ మహిళలు అధిక సంఖ్యలో హాజరై బతుకమ్మ పట్ల తమ భక్తిప్రపత్తుల్ని చాటారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ నాయకులు గొడుగు వెంకటరాజ్, చీపుర్ల శ్రీకాంత్, చీపుర్ల భీంరాజ్, జైదు శ్రీను, వేణుగోపాల్, మహేష్‌తో పాటు పులగుర్ల చంద్రమౌళి, తిర్లపురం పెంటయ్య, చీపుర్ల తిరుపతయ్య, చీపుర్ల శ్రీను, చీపుర్ల సాయిలు పాల్గొన్నారు.

## జడ్చర్ల బిఆర్ఎస్‌కు భారీ షాక్

**● ఎక్వాయిపల్లి గ్రామం నుండి 400ల మంది కాంగ్రెస్ పార్టీలో చేరిక**



పార్టీలో చేరిన వారితో అనిరుధ్‌రెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబరు 21 ప్రభాతవార్త :** జడ్చర్ల మండలంలోని ఎక్వాయిపల్లి గ్రామం నుంచి బిఆర్ఎస్ పార్టీకి చెందిన 400ల మంది కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ మేరకు టిపిసిసి ప్రధాన కార్యదర్శి జనుంపల్లి అనిరుధ్‌రెడ్డి కాంగ్రెస్ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలంతా బిఆర్ఎస్ పాలనతో విసుగు చెందారని అవినీతి పాలనకు చరమగీతం పాడేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. రాష్ట్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే అని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ ముఖ్య నాయకులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మండల వైద్యాధికారి ఆధ్వర్యంలో సమీక్షా సమావేశం



**వీపనగండ్ల, అక్టోబర్ 21, ప్రభాతవార్త:** వీపనగండకల మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ వంశీకృష్ణ ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ఆశ వర్కర్లు, సూపర్వైజర్లు ను ఉద్దేశించి మాట్లాడుతూ మండల కేంద్రంలోని ప్రజలకు సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తలు తీసుకున్న విషయంలో అవగాహన కల్పించాలని, గర్భిణీ ఈ కార్యక్రమంలో ఎం ఎల్ హెచ్ పి వైద్యులు సూపర్వైజర్, ఆశా వర్కర్లు పాల్గొన్నారు. సమీక్ష సమావేశం తర్వాత ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో ఆసుపత్రి సిబ్బంది బతుకమ్మ పండుగను ఆటపాటలతో ఘనంగా నిర్వహించుకున్నారు.

## మృతురాలి కుటుంబానికి పరామర్శ

**పాన్‌గల్, అక్టోబర్ 21, ప్రభాతవార్త:** మండల పరిధిలోని కేతేపల్లి గ్రామానికి చెందిన తలకంటి శంకరమ్మ అనారోగ్యనికి గురై శనివారం తెల్లవారుజామున మృతి చెందింది సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి గ్రామానికి చేరుకొని మృతదేహనికి పూలమాలసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. పరామర్శించిన వారిలో ఆయన వెంట వీపనగండ్ల ఎంపీపీ కమలేశ్వర్ రావు పాన్‌గల్ సింగిల్ విండో డైరెక్టర్ .జైపాల్ రెడ్డి కుటుంబ సభ్యులు ఉన్నారు.



# ఘనంగా పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం

**ఇటిక్యాల,అక్టోబరు21 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని ఎర్రవల్లి చౌరస్తాలో గల పదవ బెటాలియన్‌లో అమరవీరుల పోలీస్ సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని పోలీస్ అమరవీరులకు గద్వాల ప్రిన్సిపాల్ జడ్జి కె. కుషా కమాండెంట్ ఎన్‌వి సాంబయ్య ఘనంగా నివాళులర్పించారు. 10వ బెటాలియన్‌లో పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం జరుపుకున్నారు. ఈ సందర్భంగా కమాండెంట్ సాంబయ్య మాట్లాడుతూ 1959వ సంవత్సరంలో భారత్, చైనా సరిహద్దుల్లో దేశ భద్రత కొరకు ప్రాణాలను అర్పించిన వీర పోలీసుల త్యాగాలు స్మరిస్తూ ప్రతిఏటా అక్టోబర్ 21వ తేదీన మనము పోలీస్ సంస్మరణ దినంగా జరుపుకుంటున్నామన్నారు. అదేవిధంగా పోలీసుల అమరత్వం నుండి స్ఫూర్తిని,ప్రేరణను ప్రోత్సాహాన్ని పొందుతున్నామని పోలీస్ అమవీరుల స్మారక స్థూపాన్ని నిర్మించుకుని ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న స్మృతి పరేడ్ నిర్వహిస్తూ వారికి వినమ్రంగా నివాళులు అర్పిస్తున్నామన్నారు. ప్రభుత్వ ఉద్యోగులలో ప్రతి ఒక్కరికి సెలవులు ఉంటాయి. కానీ కేవలం పోలీస్‌కి మాత్రం సెలవులు ఉండవని రాత్రనక, పగలనక నిరంతరం ప్రజా శ్రేయస్సు కోసం కష్టపడుతుంటారన్నారు. కొన్ని సందర్భాలలో వారి ప్రాణం సైతం పణంగా పెట్టి ప్రజల రక్షణకు, దేశ రక్షణకు పాటు పడుతుంటారని దేశవ్యాప్తంగా తీవ్రవాదం, ఉగ్రవాదం, సంఘవిద్రోహ శక్తులు తదితర అసాంఘికశక్తులు పెట్రేగి పోయి హింసకు పాల్పడుతుంటే శక్తులను ఎదుర్కొంటూ పోలీసు సోదరులు వీరమరణం పొందుతున్నారు. వారందరికి ఈ సందర్భంగా హృదయపూర్వక జోహార్లు తెలుపుతున్నానని వారికి ఈ సందర్భంగా శ్రద్ధాంజలి ఘటిస్తున్నామన్నారు. అభివృద్ధి అందరు కోరుకుంటారని అయితే శాంతి భద్రత లేకుంటే అభివృద్ధి జరగదని సమాజంలో శాంతి భద్రతల పరిరక్షణకు అవసరమైతే ప్రాణత్యాగం చేయడానికి కూడా పోలీసులు వెనుకాడరని అమరులైన మన పోలీసులు గుర్తు చేస్తున్నారని అమరులైన వారి త్యాగాలు మనకు నిరంతరం స్ఫూర్తిని కలుగజేస్తున్నాయన్నారు. మన కర్తవ్యాన్ని మనకు గుర్తు చేస్తున్నాయని అలాగే ఈ సందర్భంగా కమాండెంట్ తీవ్రవాద హింసలో వీరమరణం పొందిన పోలీసు కుటుంబ సభ్యులను పిలిపించి వారికి పోలీస్ డిపార్ట్మెంట్ గాని తెలంగాణ ప్రభుత్వం గాని ఎల్లవేళలా మీకు తోడుంటుందని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించగా పోలీస్ సిబ్బంది రక్తదానం చేశారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్ నాగభూషణం, డా. శివశంకర్, ఆర్ఐలు రాజు, రాజారావు, వెంకటేశ్వర్లు, గోపాల్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



పదవ బెటాలియన్‌లో రక్తదాన శిబిరం నిర్వహించిన పోలీస్ సిబ్బంది

## బిఆర్ఎస్ పార్టీలో చేరికలు

**అడ్డాకుల,అక్టోబరు21 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో అభివృద్ధి సంక్షేమానికి ఆకర్షితులై టిడిపి సీనియర్ నాయకులు అడ్డాకుల మాజీ సర్పంచ్ మందడి శేఖర్‌రెడ్డి ఆమ్ ఆద్మీ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షులు నసీర్‌మస్తాన్, మైనార్టీ యువకులు మండల బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జడ్పీటిసి రాజశేఖర్‌రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలకు అభివృద్ధికి అన్ని వర్గాలకు మైనార్టీల అభ్యుదయానికి తోడ్పాటు అందిస్తున్న ప్రగతికి దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అభివృద్ధి సంక్షేమానికి ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో మండల సింగిల్‌విండో ఛైర్మన్ జితెందర్‌రెడ్డి, మండల పార్టీ సీనియర్ నాయకులు మద్దూరి చంద్ర మోహన్‌రెడ్డి, మండల కో ఆప్షన్ సభ్యులు ఖాజా ఘోరి శ్రీరాములు, ఎంపిటిసి రంగన్నగౌడ్, అడ్డాకుల పార్టీ టౌన్ అధ్యక్షులు డి. శ్రీనివాస్ యాదవ్, యువ నాయకులు బొడ్డు రమేష్, బాలరాజు, మహేష్ యాదవ్, లతీఫ్, పాషా, టంకరి వెంకటేష్, షహబాజ్ గోరి, మునుగల హుస్సేన్, భాస్కర్, రాము,మన్యంకొండ మైనార్టీ నాయకులు, యువకులు పాల్గొన్నారు.

## ఈశ్వర్‌ను పరామర్శించిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు

**వీపనగండ్ల,అక్టోబర్21,ప్రభాతవార్త:** వీపనగండ్ల మండల కేంద్రంలోని సంపత్ రావు పల్లి గ్రామానికి చెందిన కర్ణిక ఈశ్వర్ కొద్దిరోజుల క్రితం కారు ప్రమాదంలో గాయపడ్డారు.విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రంగినేని అభిలాష్ రావు శనివారం అతని ఇంటికి వెళ్లి పరామర్శించి త్వరగా కోలుకోవాలని ధైర్యం చెప్పారు.

## 26న వనపర్తికి రానున్న కేసీఆర్

**వనపర్తి ప్రతినిధి,అక్టోబర్21,ప్రభాతవార్త:** తెలంగాణ సీఎం కే.చంద్రశేఖర్ రావు ఈ నెల 26వ తేదీన ఎన్నికల ప్రచార నిమిత్తం వనపర్తికి రానున్నారు. ఆ రోజు మధ్యాహ్నం 1 గంటలకు జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభలో సీఎం పాల్గొని మరో సారి బీఆర్ఎస్‌కు ఓటు వేసి ఆశీర్వదించాలని ప్రజలను కోరనున్నారు.మొదటి విడత సీఎం పాల్గొనే ఎన్నికల ప్రచారం సభల షెడ్యూల్లో వనపర్తి లేకపోయినా 26వ తేదీ వనపర్తి సభకు హాజరయ్యేలా కార్యక్రమం రూపొందడంతో రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అప్రమత్తమయ్యారు.శనివారం మధ్యాహ్నం నియోజకవర్గ పరిధిలోని బీఆర్ఎస్ ముఖ్య నేతలలో మంత్రి టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ నెల 26న కేసీఆర్ బహిరంగసభను విజయవంతం చేయాలని మంత్రి కోరారు. గ్రామాలు, మండలాలు,మున్సిపాలిటీలో వార్డుల వారీగా సమావేశాలు నిర్వహించుకోవాలని,ఇంటింటి ప్రచారం చేస్తూ ప్రజలను బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేయాలని అభ్యర్థించడం తో పాటు వనపర్తి కేసీఆర్ సభకు అందరూ రావాలని ఆహ్వానించాలని మంత్రి సూచించారు.సభ విజయవంతానికి ప్రతి ఒక్కరూ క్రియాశీల పాత్ర పోషించాలని,ప్రతి గడపనూ తట్టాలని దసరా సందర్భంగా ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు తెలుపుతూ.ప్రతి ఒక్కరిని సీఎం సభకు వచ్చేలా కృషి చేయాలని మంత్రి నిరంజన్ రెడ్డి పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు.

## తృటిలో తప్పిన ప్రమాదం

**బిజినపల్లి, అక్టోబర్ 21 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో శనివారం ఆర్టీసీ బస్సు రోడ్డు మధ్యలో ఉన్న డివైడర్‌ను ఢీకొట్టడంతో తృటిలో పెద్ద ప్రమాదం తప్పింది. కొల్లాపూర్ నుంచి హైదరాబాద్ వెళ్తున్న ఆర్టీసీ బస్సు మండల కేంద్రంలో ఇటీవల నిర్మాణంలో ఉన్న రోడ్డు డివైడర్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలోబస్సులో ప్రయాణిస్తున్నప్రయాణీకులకు స్వల్ప గాయాలయ్యాయి.ప్రయాణీకులనుఇతర బస్సులోపంపించి బస్సును డిపోకు తరలించారు. నిర్మాణంలో ఉన్న డివైడర్ వద్ద ఎలాంటి ప్రమాద సూచికలు ఏర్పాటు చేయకపోవడం వల్లే ఈ ప్రమాదం చోటు చేసుకున్నట్లు స్థానికులు తెలిపారు

## కలెక్టరేట్‌లో బతుకమ్మ సంబరాలు

**వనపర్తి ప్రతినిధి,అక్టోబర్21,ప్రభాతవార్త:** తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను వెల్లివిరిసే విధంగా వనపర్తి జిల్లా కలెక్టరేట్ లో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించినందుకు జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ అభినందనలు తెలిపారు.శనివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో అందులో పనిచేసే మహిళా ఉద్యోగినులు బతుకమ్మలు చేసుకొని సాంప్రదాయ నృత్యం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్,జిల్లా ఎస్పీ రక్షిత కే మూర్తి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. తీరొక్క పూలతో అలంకరించిన బతుకమ్మలకు కలెక్టర్ పూజలు చేశారు. అందంగా తీర్చిదిద్దిన బతుకమ్మలను కలెక్టర్ బహుమతులు ప్రధానం చేశారు.దసరా పండుగ,బతుకమ్మ పండగల సందర్భంగా జిల్లా ప్రజలకు కలెక్టర్ శుభాకాంక్షలు తెలియజేశారు.జిల్లా మహిళా అధికారులు,సిబ్బంది,మహిళా సంఘాల సభ్యులు,అంగన్వాడి టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణులకు న్యూట్రిషన్ కిట్స్ అందజేత

**భూత్పూర్,అక్టోబర్ 21,ప్రభాతవార్త:** గర్భిణులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆరోగ్యశాఖ అందిస్తోన్న న్యూట్రిషన్ కిట్స్‌ను శనివారం స్థానిక పీహెచ్‌సీలో 60మంది గర్భిణులకు అసంక్రమిత వ్యాధుల నివారణ అధికారిణీ డాక్టర్ సంధ్యాకిరణ్మయి అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మాతా శిశు ఆరోగ్య పరిరక్షణ కోసం గర్భిణులకు తమ కడుపులోని శిశువు పెరుగుదల కోసం న్యూట్రిషన్ కిట్స్ అందజేస్తోందని పేర్కొన్నారు.ప్రభుత్వం అందిస్తున్న న్యూట్రిషన్ కిట్స్‌లో పౌష్టకవిలువలతో కూడిన వస్తువులను గర్భిణులు సకాలంలో తీసుకుని ఆరోగ్యవంతమైన బిడ్డకు జన్మనివ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పీహెచ్‌సీ ఎంఓ డాక్టర్ మొహ్మద్ అబ్దుల్ రబ్,సీహెచ్‌ఓ అయూబ్‌ఖాన్,సూపర్‌వైజర్లు యాదమ్మ,సుధాకర్, హెల్త్ అసిస్టెంట్స్ ప్రమోద్‌కుమార్,శ్రీనివాస్,ఒబేద్ ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

**ఆరోగ్య సిబ్బంధిచే ర్యాలీ:** ర్యాలీలో పాల్గొన్న డీఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ క్రిష్ణ,డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ భాస్కర్ నాయక్‌లు ప్రపంచ అయోడిన్ లోపరుగ్మతల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని భూత్పూర్ వైద్య అధికారులు,ఉద్యోగులు,ఎఎన్‌ఎంలు,ఆశ,ఆరోగ్యకార్యకర్తలు శనివారం భూత్పూర్ పట్టణంలో ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీలో జిల్లా వైద్య,ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ క్రిష్ణ,డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ భాస్కర్ నాయక్,జిల్లా అసంక్రమిత వ్యాధుల నివారణ అధికారిణీ డాక్టర్ సంధ్యాకిరణ్మయిలు పాల్గొన్నారు. ర్యాలీ స్థానిక పీహెచ్‌సీ నుంచి ఎంపిపి కార్యాలయం,జెడ్పీహెచ్‌ఎస్ రోడ్,పంచవటి ఆసుపత్రి రోడ్‌ల నుంచి మున్సిపాలీటీ కార్యాలయం,భూత్పూర్ జాతీయ రహదారి-44 కూడలి మీదుగా సాగింది. ర్యాలీ భాగంగా జాతీయ రహదారి-44కూడలిలో జిల్లా వైద్యాధికారులు మాట్లాడుతూ మహిళలు,గర్భిణులకు సంబంధించిన ఆరోగ్య నియమాలు వివరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అయోడిన్ లోపం వల్ల స్త్రీలలో థైరాయిడ్ గ్రంథి ఏర్పడుతుందన్నారు.గర్భిణులలో బిడ్డ ఎదుగుదల సరిగా ఉండదని పేర్కొన్నారు.

## అమరవీరుల కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటాం : ఎస్పీ



పోలీస్ అమరవీరుల స్థూపానికి నివాళిలు అర్పిస్తున్న జిల్లా ఎస్పీ.రక్షిత మూర్తి

**వనపర్తి ప్రతినిధి,అక్టోబర్ 21,ప్రభాతవార్త :** పోలీస్ అమరవీరుల త్యాగలు మరువలేనివని,దేశ వ్యాప్తంగా విధి నిర్వహణలో 189 మంది తమ అమూల్య ప్రాణాలను త్యాగం చేసిన పోలీసులను స్మరిస్తూ అమర వీరులకు నివాళులర్పించడం జరిగిందని జిల్లా ఎస్పీ రక్షితమూర్తి అన్నారు. శనివారం జిల్లా పోలీస్ పేరేడ్ గ్రౌండ్ ఆవరణలో ఏర్పాటు చేసిన పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఆమె పోలీస్ గౌరవందనం తీసుకున్నారు.వివిధ సంఘటనలో అసువులు బాసిన అమర వీరుల పేర్లను స్మరించుకుంటూ వారి జ్ఞాపకార్థం వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.అనంతరం అమరవీరుల స్థూపం వద్ద పుష్ప గుచ్ఛము ఉంచి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ అమరవీరుల త్యాగలు మరువలేనివని,అమరవీరుల కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని అన్నారు.ప్రజల,దేశ రక్షణలో ప్రాణం కంటే విధి నిర్వహణ గొప్పదని చాటిన అమరుల త్యాగాలు చిరస్మరణీయమని అన్నారు.అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా ఓపెన్ హౌస్ కార్యక్రమం వనపర్తి రూరల్ పోలీస్ స్టేషన్ నందు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డిఎస్పీ,ఆనంద్ రెడ్డి,జిల్లా ఎస్‌బిఇన్స్పెక్టర్ మధుసూదన్, సిసిఎస్ సిఐ రవిపాల్,వనపర్తి సిఐ మహేశ్వర రావు, కొత్తకోట సీఐ శ్రీనివాస్ రెడ్డి ఆత్మకూరు సిఐ రత్నం తదితరులు పాల్గొన్నారు.

## రాచాలలో బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లోకి భారీగా చేరికలు

**అడ్డాకుల,అక్టోబరు21 ప్రభాతవార్త:** అడ్డాకుల మండలం రాచాల గ్రామంలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన వార్డు మెంబర్ వరలక్ష్మమ్మ దంపతులు, 150 మంది వాల్మీకి సంఘానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, దళిత కాలనీ నుండి 100 మంది బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీ నుండి మూకుమ్మడిగా కాంగ్రెస్ ముఖ్య నాయకుల ఆధ్వర్యంలో జి. మధసూదన్‌రెడ్డి కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడి ఆల వెంకటేశ్వర్‌రెడ్డి ఎమ్మెల్యేగా గెలిచి 9 ఏళ్లు అవుతున్న రాచాల గ్రామంలో ఏ ఒక్కరికి డబుల్ బెడ్ రూం ఇండ్లు ఇవ్వలేదని కొత్త రేషన్ కార్డులు ఇవ్వలేదని యాదవులకు డిడిలు కట్టించుకుని గొర్రెల యూనిట్లు ఇవ్వలేదని ఆల వెంకటేశ్వర్‌రెడ్డి తీరుపై మండిపడ్డారు. డిసెంబర్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడుతుందని అర్హులందరికి సొంత జాగాలో ఇంటి నిర్మాణానికి 5 లక్షల సహాయం అందిస్తామని మహాలక్ష్మి పథకంతో పాటు ప్రతి ఇంటికి 200ల యూనిట్ల ఉచిత విద్యుత్ ప్రతి మహిళకు రూ. 2500ల నగదు రూ. 500లకే గ్యాస్ అందిస్తామని తెలిపారు.రైతులకు 2 లక్షల రుణమాఫీ రాష్ట్రంలోని ప్రజలందరికి ఆరోగ్యశ్రీ పథకం ద్వారా రూ. 10 లక్షల వైద్యం అందించడంతో పాటు విద్య, వైద్యానికి పెద్దపీట వేస్తామని తెలిపారు. మహిళలకు ఆర్టీసి బస్సుల్లో ఉచిత ప్రయాణం రైతు భరోసా పథకం ద్వారా రైతులకు కౌలు రైతులకు ఎకరాకు 15 వేలు అందిస్తామన్నారు. వ్యవసాయ కూలీలకు 12 వేలు, వరిపంట బోనస్ క్వింటాలుకు రూ. 500లు చెల్లిస్తామని,యువ వికాస పథకం ద్వారా విద్యార్థులకు ఐదు లక్షల విద్యా భరోసా రుణం చేయూత పథకం ద్వారా 4 వేల పింఛన్ అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానికసర్పంచ్ పాశంతిరుపతయ్య, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు వసంత, మండల కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీహరి, సీనియర్ నాయకులు నాగిరెడ్డి,కొండజగదీశ్వర్, కౌకుంట్ల మండల కాంగ్రెస్ అధ్యక్షులు రాఘవేందర్‌రెడ్డి, అడ్డాకుల మూసాపేట మండలాల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శకుంతలమ్మ, సంతోషమ్మ, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు సత్యనారాయణరావు, సునిత్‌కుమార్, నర్సింహులు, వెంకట్‌రెడ్డి, బోయపల్లి రాజు, నాగరాజు, అనిల్, బోయపల్లి అశోక్, రఘుసాగర్, వాల్మీకి బాలస్వామి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్‌లో చేరిన ప్రజాప్రతినిధులు, నాయకులు

## లలిత త్రిపుర సుందరీ దేవీ అలంకరణలో వాసవీమాత

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, అక్టోబర్ 21 ప్రభాతవార్త:** శ్రీనివాస సిండికేట్ మరియు నవరాత్రి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో నిర్వహిస్తున్న ఉత్సవాలు శనివారం 7వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా అమ్మవారిని లలిత త్రిపుర సుందరి దేవీ రూపంలో అలంకరించారు.ఈ సందర్భంగా నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో ఉత్సవ కమిటీ అధ్యక్షులు మిడిదొడ్డి శ్యాంసుందర్‌తో పాటు కమిటీ సభ్యులు సిండికేట్ సభ్యులు పాల్గొన్నారు. ఆలయ ప్రధాన అర్చకులు జోషి పాండురంగశర్మ నేతృత్వంలో అర్చకులు పూజా కార్యక్రమాలను వేద మంత్రోచ్చరణల మధ్య నిర్వహించారు. అశేష భక్త జనావళి గోపూజ విశేష పూజ ఉత్సవ మూర్తికి అభిషేకాలు,నిత్య హోమం, సామూహిక పూజ లలిత సహస్రనామ పారాయణం, సామూహిక పూజా మహానీరాజనం, ప్రదోషపూజ,లలిత సహస్రనామ పారాయణం, సామూహిక కుంకుమార్చన, పంచ హరతులు, డోలోత్సవం, పల్లకి సేవ నిర్వహించారు. ఉత్సవ కమిటీ అధ్యక్షులు మిడిదొడ్డి శ్యాంసుందర్ మాట్లాడుతూ ఆలయంలో ప్రతినిత్యం జరుగుతున్న పూజా కార్యక్రమానికి వేలాదిమంది భక్తులురావడం, భక్తులకుఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేసినట్లు వివరించారు. నటరాజ నృత్య కళామందిర్ కర్నూల్‌వారిచే ప్రదర్శించిన వాసవీ కన్యకా పరమేశ్వరి చరిత్ర సంగీత నృత్య రూపకం ప్రదర్శించారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు శ్రీనివాస సిండికేట్, మహిళా సిండికేట్ సభ్యులు ఉన్నారు.



ఉత్సవాల్లో పాల్గొన్న వారిని సన్మానిస్తున్న ఉత్సవ కమిటీ అధ్యక్షులు, కమిటీ సభ్యులు

## విజయం మనదే : మాజీ మంత్రి జూపల్లి



మాట్లాడుతున్న మాజీ మంత్రి.జూపల్లి కృష్ణారావు

**వీపనగండ్ల,అక్టోబర్ 21,ప్రభాతవార్త:** వీపనగండ్ల మండల కేంద్రంలోని సంపత్రావుపల్లి గ్రామంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గోదల బీరయ్య ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా కొల్లాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి జూపల్లి కృష్ణారావు హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ కార్యకర్తలు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కొల్లాపూర్ గడ్డమీద కాంగ్రెస్ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.తెలంగాణ ఉద్యమ సమయంలో మంత్రి పదవిని త్యాగం చేసి తెలంగాణ ఉద్యమంలో పాత్ర పోషించానని,కొందరు వ్యక్తులు కాంగ్రెస్ను వీడిన కార్యకర్తలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ప్రతి కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో అన్నారు.ఈ సమావేశంలో తమిళనాడు రాష్ట్ర కాంగ్రెస్ ఇంచార్జ్ కేతూరి వెంకటేష్,కళ్యాణ్ రావు,చిన్నంబావి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చంద్రశేఖర్ యాదవ్,నారాయణ రెడ్డి సురేందర్ రెడ్డి,బాల్ రెడ్డి,ఎస్ రవీందర్ రెడ్డి,బాలపీరు,తదితర కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## సమాజంలో అందరు భక్తి భావంతో మెలుగాలి

**కల్వకుర్తి, అక్టోబర్ 21 ప్రభాతవార్త:** సమాజంలోని ప్రతి ఒక్కరు భక్తి భావంతో మెలుగాలని పీఏసీఎస్ చైర్మన్ తలసాని జనార్ధన్‌రెడ్డి అన్నారు. శనివారం కల్వకుర్తి పట్టణంలో పెద్దమ్మ తల్లి యూత్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన దుర్గామాతను పీఏసీఎస్ చైర్మన్ తలసాని జనార్ధన్‌రెడ్డి సౌజన్య దంపతులు దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు జాతీయ భావం కలిగి ఉండాలని, దేశంపై ప్రేమ కలిగి ఉండాలన్నారు. అందరు అందరికి అన్ని విధాల అండగా నిలిస్తే ఏమైనా సాధించుకోవచ్చునని ఆయన కోరారు. అమ్మవారి పూజల్లో పాల్గొన్న జనార్ధన్‌రెడ్డి దంపతులను ఉత్సవ కమిటీ సభ్యులు శాలువాలతో ఘనంగా సన్మానించారు.అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో యూత్ సభ్యులు, కాలనీ వాసులు తదితరులు ఉన్నారు.

## సంతానలక్ష్మి దేవీగా దర్శనమిచ్చిన అమ్మవారు

**వెల్దండ, అక్టోబర్ 21 ప్రభాతవార్త:** వెల్దండ మండల కేంద్రంలో దేవీ శరన్నవరాత్రోత్సవాలు కన్నుల పండువగా అంగరంగా వైభవంగా కొనసాగుతున్నాయి. బుధవార్‌పేట ఆంజనేయస్వామి ఆలయంలో ఆర్య వైశ్యుల సంఘం ఆధ్వర్యంలో ప్రతిష్టించిన అమ్మవారుసంతాన లక్ష్మిదేవీగా భక్తులకు దర్శనమిచ్చారు. పాండురంగనాయక దేవాలయంలో సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. బుధవార్‌పేట ఆంజనేయస్వామి ఆలయంలో దుర్గమాతను సామాజిక సేవకులు, ప్రముఖ వ్యాపారవేత్త పాపిశెట్టి రాము దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పాపిశెట్టి రామును ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా యెన్నం భూపతిరెడ్డి మాట్లాడుతూ భక్తి ద్వారానే ముక్తి లభిస్తోందని, సమాజంలో ప్రతి ఒక్కరు భక్తి భావంతో మెలుగాలన్నారు. పూజా కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ, మండల అధ్యక్షులు ఉప్పు ఆంజనేయులు, పూరి వజ్రలింగం, ఉత్సవ కమిటీ అధ్యక్షులు జూలూరి సైదులు, అనిల్, సంతోష్, శశిపాల్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, వీరారెడ్డి, దశరథంతో పాటు మహిళలు, భక్తులు తదితరులు ఉన్నారు.

## కార్యకర్తలతోనే పార్టీలకు మనుగడ : ఎమ్మెల్సీ

**వెల్దండ, అక్టోబర్ 21 ప్రభాతవార్త:** కార్యకర్తలతోనే పార్టీలకు మనుగడ ఉంటుందని ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ గెలుపుతోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని ఆయన తెలిపారు. వెల్దండ మండలం చెర్కూర్ గ్రామానికి చెందిన పలువురు బీఆర్ఎస్ పార్టీ నాయకులు సర్పంచ్ చెర్క రేవతి రాజశేఖర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో కసిరెడ్డి నారాయణరెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేయాల్నారు. కల్వకుర్తి నియోజకవర్గంలో అధికార పార్టీ పెత్తనానికి చరమగీతం పాడి ఈ ప్రాంతాన్ని అభివృద్ధి పర్చుకునేందుకు ప్రతి కార్యకర్త, ప్రతి పౌరుడు ముందుకు వస్తున్నారని ఆయన తెలిపారు. కార్యక్రమంలో నాయకులు బ్రహ్మం, యాదయ్య, జంగయ్య, చంద్రమౌళి, శశిధర్, బాలయ్య, తదితరులు ఉన్నారు.



పార్టీలో చేరుతున్న వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న దృశ్య

## దైవంపై భక్తిభావంతో మెలుగాలి





సంతాన లక్ష్మి అలంకరణలో అమ్మవారు, వృద్ధ దంపతులను సన్మానిస్తున్న దృశ్యం

**కల్వకుర్తి, అక్టోబర్ 21 ప్రభాతవార్త:** దైవంపై భక్తి భావంతో మెలుగాలని, సాంస్కృతి సంప్రదాయాలను పాటించాలని అధ్యాత్మిక గురువు సోమిశెట్టి నాగరాజు అన్నారు. దేవీ శరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా శనివారం అమ్మవారిని సంతానలక్ష్మి రూపంలో అలంకరించారు. ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వృద్ధ దంపతులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. వాసవీక్లబ్ డిస్ట్రిక్ గవర్నర్ మేడిశెట్ట రామకృష్ణ ఆలయానికి విచ్చేసి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. కుంకుమార్చనలు, ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా వాసవీ దేవాలయ ట్రస్ట్ చైర్మన్ జూలూరి రమేష్ బాబు ముఖ్య అతిథులుగా విచ్చేసిన వారిని సన్మానించారు. ఈ సందర్భంగా జూలూరి రమేష్ బాబు మాట్లాడుతూ నవరాత్రి ఉత్సవాలు దిగ్విజయంగా కొనసాగుతున్నాయని, ప్రతినిత్యం 2వేల మందికి పైగా అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య మహాసభ ప్రధాన కార్యదర్శి కలిమిచెర్ల రమేష్, కోశాధికారి శివ్వ జగదీశ్వర్, అదనపు ప్రధాన కార్యదర్శి చిగుళ్లపల్లి శ్రీధర్, వాసవీక్లబ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ కల్వహరి, వాసవీక్లబ్ అధ్యక్షులు శ్రీనివాసులు, కార్యదర్శులు ఆంజనేయులు, కోశాధికారి అశోక్, ప్రధాన కార్యదర్శి రాఘవేందర్, కోశాధికారి శ్రీనివాస్, కోటేశ్వర్‌తో పాటు పెద్ద సంఖ్యలో ఆర్యవైశ్యులు, మహిళలు తదితరులు ఉన్నారు.

## ఈవియం వివిప్యాట్‌లను వనపర్తి రిటర్నింగ్ అధికారికి అప్పగింత



ఈవియంలను నెంబర్ల వారీగా రిటర్నింగ్ అధికారికి అప్పగించిన జిల్లా కలెక్టర్

**వనపర్తి ప్రతినిధి,అక్టోబర్ 21,ప్రభాతవార్త:** ఈ.వి.యం లకు మొదటి ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి అయినందున శనివారం ఉదయం ఎన్నికల నిర్వహణకు ఉపయోగించాల్సిన ఈ.వి.యం లు,వి.వి ప్యాట్ లను జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నందలాల్ పవార్ రిటర్నింగ్ అధికారి ఎస్.తిరుపతి రావుకు అప్పగించారు.శనివారం ఉదయం ఆర్డీవో కార్యాలయం పక్కన ఉన్న ఈ.వి.యం గోదాం నుండి రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో జిల్లా ఎన్నికల అధికారి గోదాం రిటర్నింగ్ అధికారికి అప్పగించారు.వనపర్తి నియోజకవర్గంలో 296 పోలింగ్ కేంద్రాలకు 25 శాతం అదనంగా ఈ.వి.యం లను రిటర్నింగ్ అధికారికి అప్పగిస్తున్నట్లు తెలిపారు.370 కంట్రోల్ యూనిట్లు,370 బ్యాలెట్ యూనిట్లు 414 వి.వి.ఫ్యాట్ లను రిటర్నింగ్ అధికారికి అప్పగించారు.ఈ.వి.యం గోదాం నుండి తీసుకున్న ఈ.వి.యం లను చిట్యాల వద్ద ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్,రిసీవింగ్ సెంటరు కు తరలించారు.రెండవ ర్యాండమైజేషన్ పూర్తి అయిన తర్వాత అక్కడి నుండి పోలింగ్ కేంద్రాలకు తరలించడం జరుగుతుందని ఎన్నికల అధికారి తెలిపారు.రిటర్నింగ్ అధికారి ఎస్.తిరుపతి రావు,ఆర్డీవో పద్మావతి,ఈ.వి.యం నోడల్ అధికారి నుషిత, తహశీల్దార్ యాదగిరి,సి.సెక్షన్ సూపరింటెండెంట్ రమేష్ రెడ్డి రాజకీయ పార్టీల ప్రతినిధులు బి.జే.పి నుండి డి.ప్రవీణ్,కాంగ్రెస్ నుండి ఎస్.వెనాచారి,ఎం.ఐ.యం నుండి సయ్యద్ నవీద్,బసపా నుండి జి.వంశీకృష్ణ, సి.పియం నుండి యం.పరమేశ్వరా చారి ,బి.ఆర్.ఎస్.నుండి పరంజ్యోతి తదితరులు పాల్గొన్నారు.

**ఎన్నికలు సజావుగా జరిగేందుకు పోలింగ్ సిబ్బందికి శిక్షణ అవసరం: జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్**

**వనపర్తి ప్రతినిధి,అక్టోబర్ 21,ప్రభాతవార్త:** ఎన్నికలు సజావుగా జరగాలంటే పోలింగ్ సిబ్బందికి పరిపూర్ణమైన శిక్షణ చాలా అవసరమని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ అన్నారు.శనివారం ఉదయం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో మాస్టర్ శిక్షకులకు ఇస్తున్న శిక్షణ కార్యక్రమానికి కలెక్టర్ హాజరయ్యారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాస్టర్ శిక్షకులు వివరిస్తూ ఎన్నికలు సజావుగా నిర్వహించడానికి పోలింగ్ సిబ్బంది అయిన పి.ఒ.లు,ఎ.పి.ఒ లు పూర్తి స్థాయి అవగాహన కలిగి ఉండాలన్నారు.పి.ఒ లు,ఎ.పి.ఒ లకు శిక్షణ ఇవ్వాల్సిన బాధ్యత మాస్టర్ శిక్షకుల పై ఉన్నందున ముందుగా మాస్టర్ శిక్షకులు ఏనికల నియమావళిని క్షుణ్ణంగా చదివి ఆకళింపు చేసుకోవాలని సూచించారు.ఏమైనా అనుమానాలు ఉంటే జిల్లా స్థాయి ట్రైనర్ ల వద్ద ఒకటికి రెండు సార్లు నివృత్తి చేసుకోవాలని సూచించారు.ఎన్నికల విధులను భయం,భక్తి అంకిత భావంతో నిర్వహించాలని అప్పుడే తమ బాధ్యతలు తప్పులు లేకుండా నిర్వర్తించగలుగుతారు అన్నారు.ట్రైనింగ్ మేనేజ్మెంట్ నోడల్ అధికారి జాకీర్ హుస్సేన్,మాస్టర్ ట్రైనర్లు పాల్గొన్నారు.

## సామాజిక తనిఖీ సమావేశంలో బయటపడిన అవినీతి!?



సామాజిక తనిఖీ సమావేశంలో పాల్గొన్న ఎంపీడీవో, ఏపీడి, అంబుడ్స్ పర్సన్ సత్యనారాయణ రెడ్డి,ఏపీఓ శేఖర్ గౌడ్,ఎస్ఆర్పి శ్రీనివాస్, డిఆర్పి రవి సాగర్

**వీపనగండ్ల,అక్టోబర్ 21,ప్రభాతవార్త:** వీపనగండ్ల మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో కథలప్ప సరస్వతి అధ్యక్షతన శనివారం ఉపాధి హామీ పనుల సమాజిక తనిఖీ నివేదికలపై సమావేశాన్ని నిర్వహించారు.మండల కేంద్రంలోని గ్రామాల వారిగా సామాజిక తనిఖీ బృందం నివేదికలు చదివి వినిపించారు.ఉపాధి హామీ పనుల్లో 34 వేల అక్రమాలు జరిగినట్లు ఎంపీటీవో తెలిపారు.మస్టర్లలో సంతకాలు లేకుండా వేతనాలు చెల్లించారని కొందరు ఎక్కువ దినాలు పనిచేస్తే తక్కువ దినాలకు డబ్బులు చెల్లించారని తక్కువ చేసిన వారికి ఎక్కువ చెల్లించాలని వెల్లడించారు.ఒకరి బదులు తోట్ల పెంపకంలో పట్టాదారు పాస్ పుస్తకాల వివరాలు ఇవ్వలేదని తెలిపారు.జాతీయ ఉపాధి హామీ పనులలో దాదాపు 34 వేల రూపాయల అవినీతి అక్రమాలు జరిగాయని ఇందులో 16,660 రూపాయలు రికవరీ చేయడం జరిగిందని మిగిలిన 17,500 వెంటనే చెల్లించాలని ఆదేశాల జారీ చేశారు.ఉపాధి హామీ పథకం నిర్వహణలో ఉన్న 39 మంది టెక్నికల్ అసిస్టెంట్ మెట్లు కంప్యూటర్ ఆపరేటర్ లకు షోకాజ్ నోటీసులను జారీ చేస్తున్నట్లు ఏపీడి తెలిపారు.ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా అంబుడ్స్ పర్సన్ సత్యనారాయణ రెడ్డి,సామాజిక తనిఖీ ఎస్ఆర్పి శ్రీనివాస్,డిఆర్పి రవి, సాగర్,ఏపీఓ,శేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు మండల స్థాయి కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం

**పాన్‌గల్,అక్టోబర్ 21,ప్రభాతవార్త :** భారత రాష్ట్ర సమితి మండల స్థాయి పార్టీ కార్యకర్తల ఆత్మీయ స టీవీమ్మేళనం ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించినున్నట్లు మండల పార్టీ అధ్యక్షుడు రాము యాదవ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.మండల కేంద్రంలో ఆదివారం ఉదయం 11 గంటలకు నిర్వహించే ఆత్మీయ సమ్మేళనానికి కొల్లాపూర్ శాసనసభ్యులు బీరం హర్షవర్ధన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరుకానున్నట్లు అని తెలిపారు.ఈ కార్యక్రమానికి మండలంలోని సర్పంచులు ఎంపీటీసీలు టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.



నాయిని చెరువులోకి చేపపిల్లలను వదులుతున్న ముదిరాజ్ సంఘం అధ్యక్షులు నరసింహులు

## మండలంలోని చెరువుల్లోకి 3.50లక్షల చేపపిల్లలు

**పుల్కల్, అక్టోబరు 21, ప్రభాతవార్త:** ఉమ్మడి మండలంలోని ఆయా గ్రామాల్లోని చెరువుల్లోకి ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో శనివారం 3లక్షల 50వేల చేప పిల్లలను వదిలారు. చౌటకూరు మండల కేంద్రంలోని నాయిని చెరువులో 6వేలు, పోచంపల్లి గ్రామంలోని పెద్ద ఎరువులో 60వేలు, ఉమ్మడి పుల్కల్ మండలంలోని ఆయా గ్రామాల్లోని చెరువులు, కుంటల్లో చేపపిల్లలను వదిలారు.ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షులు గారెల నర్సింలు మాట్లాడుతూ ప్రభుత్వం ఉచితంగా ఇచ్చే చేపపిల్లలను చెరువులలో విడిచామన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ ఆఫన రంగనాయక్ ఫీల్డ్ ఉమెన్ కృష్ణ, అసిస్టెంట్ ఫీల్డ్‌మెన్ కనకయ్య, ముదిరా జ్ సంఘం నాయకులు సారా రాములు, పండరి, సారా శ్రీనివాస్ తదిత రులు పాల్గొన్నారు.

## దుర్గామాతను దర్శించుకున్న పులిమామిడి రాజు



శ్రీ దుర్గా భవాని మాతను దర్శించుకుంటున్న బిజెపి నేత పులిమామిడి రాజు

**సదాశివపేట, అక్టోబరు 21, ప్రభాతవార్త:** పట్టనంలోని హట్కారిపేట శ్రీ తుల్జభవాని యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీ దుర్గా భవాని మాతను భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు, పిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ పులిమామిడి రాజు శనివారం దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అమ్మవారికి పూజలు నిర్వహించిన రాజును మండపం నిర్వాహకులు శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పులిమామిడి రాజు మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో, అయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో దీపక్ శేట్, హరీష్, సోమ శంకర్, పిఎంఆర్ యువసేన నాయకులు, ఉత్సవ కమిటి నిర్వాహకులు పాల్గొన్నారు.

## పాత నేరస్థులకు ఠాణాలో కౌన్సిలింగ్



పాత నేరస్థులకు కౌన్సిలింగ్ ఇస్తున్న ఎస్ఐ నరేష్

**జహీరాబాద్, అక్టోబరు 21, ప్రభాతవార్త:** రానున్న శాసన సభ ఎన్నికలను పురస్కరించుకుని గ్రామాల్లో ప్రశాంతంగా పోలింగ్ సాగేందుకు పాత నేరస్థులకు శనివారం చిరాగ్‌పల్లి పోలీసు ఠాణాలో ఎస్ఐ నరేష్ కౌన్సిలింగ్ ఇచ్చారు. ఎన్నికలను పురస్కరించుకుని నాయకుల ప్రలోభాలకు లోనై గ్రామాల్లో అలజడులు సృషించకూడదని సూచించామన్నారు. ప్రశాంతంగా ఎన్నికలు ముగిసేలా తమ వంతు సహకరించాలని పేర్కొన్నట్లు వివరించారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది,పాత నేరస్థులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ బైక్ ఢీ.. ఒకరు మృతి
### మరొకరికి తీవ్ర గాయాలు

**అల్లాదుర్గం, అక్టోబర్ 21, ప్రభాతవార్త :** అతివేగం, అజాగ్రత్తతో బైక్ నడుపుతూ ప్రమాదానికి గురై వ్యక్తి మృతిచెందడంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్న ఘటన అల్లాదుర్గం పోలీస్‌స్టేషన్ పరిధిలోని బహిరన్‌దిబ్బ గ్రామ శివారులో శనివారం చోటుచేసుకుంది. అల్లాదుర్గం గ్రామానికి చెందిన మద్దూరి కృష్ణగౌడ్ (30) అనే వ్యక్తి తన వ్యవసాయ క్షేత్రానికి వెళ్లి వస్తుండగా తిరుగు ప్రయాణంలో ట్రాక్టర్‌ను ఢీ కొనడంతో తలకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. అతనితో కలిసి వెళ్లిన వ్యక్తికి తీవ్ర గాయాలు కాగా అతనిని స్థానికులు 108 వాహనంలో ప్రభుత్వ జోగిపేట ఆసుపత్రికి తరలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ప్రవీణ్‌రెడ్డి తెలిపారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందిస్తున్న దృశ్యం

**రామాయంపేట, అక్టోబర్ 21, ప్రభాతవార్త :** రామాయంపేట మండలం వెంకటాపూర్‌లో బాధిత కుటుంబానికి సంఘ సేవకులు రాజిరెడ్డి ఆర్థిక సహాయం అందజేశారు. అనారోగ్యంతో చనిపోయిన బాలమల్లు కుటుంబానికి ప్రముఖ సంఘ సేవకులు వెంకుగారి రాజిరెడ్డి అండగా నిలిచారు. పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందజేసి మనోధైర్యం నింపారు. శనివారం బాలమల్లు చనిపోగా ఆకుటుంబాన్ని ఆయన పరామర్శించారు.

### మిరప పంటలో తామర పురుగులు దాడిని తిప్పికొట్టే ఉత్పత్తులను ఉపయోగించండి

గత సంవత్సరం భారతదేశంలోని దక్షిణాది రాష్ట్రాలలో 50 నుంచి 80 శాతం మిరప పంటలను ప్రభావితం చేసినది తామరపురుగు (త్రిప్స్). రసం పీల్చే కీటకాల్లో అతి ముఖ్యమైన గ్రూప్‌లలో ఈ త్రిప్స్ ఒకటి. ఏపి, తెలంగాణ మరియు కర్ణాటలోని మిర్చి రైతులకు సంభావ్య ముప్పుగా ఇది కొనసాగుతోంది. ప్రపంచ మిర్చి ఉత్పత్తిలో భారతదేశం దా దాపు 36 శాతం వాటను కలిగి ఉన్నందున త్రిప్స్‌పై సమర్థ వంతంగా పని చేసే ఉత్పత్తులను వాడడం ద్వారా పంటను తెగుళ్ల మరియు కీటకాల నుంచి రక్షించడం చాలా ముఖ్యం. ఈ ప్రతిప్స్ ప్రధానంగా ఆకుల దిగువ భాగం మరియు పువ్వుల వంటి పునరుత్పత్తి భాగాల వద్ద ఎక్కువగా కనిపిస్తుంటాయి.

### అడ్మిషన్లను ప్రారంభించిన అజీమ్ ప్రేమ్‌జీ

బెంగుళూరులోని అజీమ్ ప్రేమ్‌జీ యూనివర్సిటీ పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమా ఇన్ ఎడ్యుకేషన్-ఎడ్యుకేషనల్ అసెస్ మెంట్ ప్రోగ్రామ్ కోసం అడ్మిషన్లను ప్రారంభించింది. ఈ ఒకసంవత్సర పార్ట్‌టైమ్ ప్రోగ్రామ్ అసెస్‌మెంట్‌ల డొమైన్‌లో సిద్ధాంతం అభ్యాసం సమతుల్య మిశ్రమం ఇది అన్‌లైన్ క్యాంపస్ భాగాలను కలిపి బ్లెండెడ్ మోడ్‌లో అందించబడుతుంది.

# మైనార్టీల జీవితాల్లో నవశకానికి బిఆర్ఎస్ నాంది

### మైనార్టీల సమ్మేళనంలో ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

**రామచంద్రాపురం, అక్టోబరు 21, ప్రభాతవార్త:** మైనార్టీల ఆత్మబంధువు ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు అని బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం రాత్రి రాత్రి రామచంద్రాపురం డివిజన్ పరిధిలో ఏర్పాటు చేసిన బిఆర్ఎస్ మైనార్టీల సమ్మేళనానికి ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి, శాసన మండలి మాజీ చైర్మన్ భూపాల్‌రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు. విద్యా, వైద్య ఉపాధి రంగాల్లో బిఆర్ఎస్ మైనార్టీలకు పెద్ద పీట వేసిందని గుర్తు చేశారు. సొంత నిధులతో 100కు పైగా మజీదులు, ఆశిర్ఖానా, మైనార్టీ ఫంక్షన్ హాల్‌లు, దర్గాలను నిర్మాణం చేశామని పేర్కొన్నారు. అంతకు ముందు భారత రాజ్యాంగ నిర్మాణ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. బిఆర్ఎస్‌కు ముందు పాలించిన పార్టీలు మైనార్టీల సంక్షేమాన్ని విస్మరించాయని విమర్శించారు. మైనార్టీల సంక్షేమానికి బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్‌ను కేటాయించిందన్నారు. షాదీ ముబారక్‌ను అమలు చేసి పేద మైనార్టీ ఆడ బిడ్డల నిఖాకు పూనుకున్నారన్నారు. ఎన్నికల అనంతరం రామచంద్రాపురంలో 3 కోట్ల రూపాయలతో ఆధునిక వసతులతో ఫంక్షన్ హాల్‌ను నిర్మాస్తామని హామి చేశారు. శాసన మండలి మాజీ చైర్మన్ భూపాల్‌రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ అభ్యర్థి మహిపాల్‌రెడ్డికి మరో మారు అవకాశం కల్పించాల్సిన అవసరం నియోజకవర్గ ప్రజలపై ఉందన్నారు. కార్యక్రమంలో కార్పోరేటర్లు బూరుగడ్డ పుష్పనగేష్, సింధూ ఆదర్శ్‌రెడ్డి, మాజీ కార్పోరేటర్ తొంట అంజయ్య, గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ కుమార్ గౌడ్, మార్కెట్ కమిటి డైరెక్టర్‌లు ఐలేష్, సత్యనారాయణ, బిఆర్ఎస్ పార్టీ సర్కిల్ అధ్యక్షులు పరమేష్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు గోవింద్, మాజీ జడ్పీటిసి సభ్యులు, నాయకులు జమీల్, మెరాజ్ ఖాన్, కృష్ణకాంత్, సోహైల్, యాదయ్య, లల్లు, కుత్బొద్దీన్, చాంద్, గౌస్, మైనార్టీ మత పెద్దలు పాల్గొన్నారు.



దర్గాలో దట్టీ కప్పుతున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి



హెచ్‌సిఎ అధ్యక్షులు జగన్‌మోహన్‌రావును సన్మానిస్తున్న దృశ్యం

## హెచ్‌సిఎ అధ్యక్షులు జగన్‌మోహన్‌రావుకు ఘన సత్కారం

**సిద్దిపేట రూరల్, అక్టోబర్ 21, ప్రభాతవార్త :** హైదారాబాద్ క్రికెట్ అసోసియేషన్ నూతన అధ్యక్షులుగా ఎన్నికైనా ఏ.జగన్‌మోహన్‌రావును సిద్దిపేట మున్సిపల్ కౌన్సిలర్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి కలకుంట్ల మల్లికార్జున్ శనివారం హైదారాబాద్‌లో మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. జగన్‌మోహన్‌రావు అధ్వర్యంలో హెచ్‌సిఎ మరింత అభివృద్ధి చెందడంతో పాటు క్రికెట్ క్రీడాకారులకు మరింత ప్రోత్సాహం లభిస్తుందని కలకుంట్ల మల్లికార్జున్ పేర్కొన్నారు. సిద్దిపేట క్రీడాభివృద్ధికి కృషి చేయాలని హెచ్‌సిఎ అధ్యక్షున్ని కోరినట్లు తెలిపారు. సిద్దిపేట క్రికెట్ స్టేడియాన్ని మంత్రి హరీష్‌రావు ఎంతో అభివృద్ధి చేశారని హెచ్‌సిఎ అధ్వర్యంలో సిద్దిపేట నుంచి క్రీడాకారులు రంజీ, భారత జట్టులో చోటు దక్కేలా ప్రతిభ ఉన్న క్రీడాకారులను గుర్తించి న్యాయం చేయాలని కోరినట్లు తెలిపారు. హెచ్‌సిఎ అధ్వర్యంలో సిద్దిపేట క్రికెట్ స్టేడియంలో పలు క్రికెట్ టోర్నిలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలన్నారు. స్టేడియంను మరింత అభివృద్ధి చేయడానికి సహకరించాలని కోరినట్లు వివరించారు. కార్యక్రమంలో నాయకులు జమ్ముఖాన్ తదితరులు ఉన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు దుస్తుల పంపిణీ



పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ చేస్తున్న సర్పంచ్

**కొహెడ, అక్టోబర్ 21, ప్రభాతవార్త :** మండల పరిధిలోని కూరెల్ల గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు సర్పంచ్ గాజుల రమేష్ శనివారం బతుకమ్మ, దసరా పండుగ సందర్భంగా తన స్వంత ఖర్చులతో నూతన వస్త్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ రమేష్ మాట్లాడుతూ గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో పారిశుద్ధ్య కార్మికుల శ్రమ ఎంతో ఉంటుందన్నారు. పారిశుద్ధ్య కార్మికులకు ఎంత సేవ చేసిన తక్కువేనని తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు కేతిరెడ్డి బాల్‌రెడ్డి, తాళ్లపల్లి ఎల్లయ్య, వార్డు సభ్యులు గాజుల రవీందర్, కొనవెని మంజుల రాజు,ఈగ మల్లయ్య, గ్రామస్తులు బత్తిని వెంకన్న, చేపూరి సుధాకర్, చేపూరి ముత్యం, ముంజ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం : ఎంపిపి



ఎంపిపికి ఏకగ్రీవ తీర్మాణం అందజేస్తున్న దృశ్యం

**చిన్నకోడూరు, అక్టోబర్ 21, ప్రభాతవార్త :** కాంగ్రెస్ అధికారంలో ఉన్న 60 యేండ్లలో జరగని అభివృద్ధి బిఆర్ఎస్ సర్కారు అధికారంలోకి వచ్చిన తొమ్మిదిన్నర యేండ్లలో చేసి చూపించిందని ఎంపిపి కూర మాణిక్యరెడ్డి అన్నారు. మండల పరిధిలోని ఓబూలాపూర్ గ్రామ అంబేద్కర్ మాదిగ యువజన సంఘం సభ్యులు మంత్రి హరీష్‌రావుకే తమ మద్దతు అంటూ శనివారం ఏకగ్రీవ తీర్మాణం చేసి అందించారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టుతో తెలంగాణ ప్రాంతంలోని బీడువారిని పంట పొలాలను సస్యశ్యామలం చేసిన ఘనత సిఎం కెసిఆర్‌కు, మంత్రి హరీష్‌రావుకే దక్కుతుందన్నారు. మంత్రి హరీష్‌రావు సిద్దిపేట నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి నిరంతరం శ్రమిస్తున్నారని తెలిపారు. రోజు రోజుకూ బిఆర్ఎస్‌కు, మంత్రి హరీష్‌రావు మంచి అదరణ లభిస్తుందన్నారు. అభివృద్ధి, ప్రజా సంక్షేమానికి నిరంతరం పరితపించే మంత్రి హరీష్ రావుకు, బిఆర్ఎస్‌కు ప్రతి ఒక్కరూ అండగా నిలువాలన్నారు. కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ అధ్యక్షులు కాముని శ్రీనివాస్, గంగాపూర్ సొసైటీ చైర్మన్ కనక రాజు, ఎఎంసి వైస్ చైర్మన్ ములకల కుంటయ్య, నాయకులు కొండం రవీం దర్‌రెడ్డి, సర్పంచ్ ఐలయ్య, ఎంపిటిసి పద్మమల్లేశంగౌడ్, మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపిటిసిలు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జల హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు, అన్నదానం

**నర్సాపూర్, అక్టోబర్ 21.ప్రభాతవార్త:** నర్సాపూర్ మెదక్ ప్రధాన రోడ్డులోని పెద్దచింతకుంట గ్రామ శివారులో వెలిసిన జలహనుమాన్ ఆలయంలో శనివారం పురస్కరించుకొని శ్రీజలాంజనేయస్వామికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను. అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ మేరకు భక్తులు భక్తి శ్రద్దలతో నియమ నిష్టలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాలను భక్తులు చేత ఆలయ పూజారి రాధాకృష్ణాశర్మ, శివ,రాజు పంతుళ్ళ అధ్వర్యంలో వేద మంత్రాల మధ్యన జలాంజనేయస్వామికి జలాబిషేకం,పంచామృతాబిషేకం, చందన లేపనం, వంటి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ వడ్ల సుధాకర్‌చారి హాజరైన భక్తులకు తీర్థ ప్రసాదాలను వితరణ చేశారు. ఈమేరకు మధ్యాహ్నం అన్నదాతలు భక్తుల అధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు పాల్గొని అన్నదానాన్ని స్వీకరించారు.ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి రాధాకృష్ణాశర్మ, శివ,రాజు పంతు ళ్ళు, ఆలయ కమిటీ చైర్మన్ వడ్ల సుధాకర్‌చారి, భక్తులు అధిక సంఖ్య లో పాల్గొన్నారు.





సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

## ప్రతి ఒక్కరు సైనికుల్లా పని చేయాలి: ఎమ్మెల్యే

**నారాయణఖేడ్, అక్టోబర్ 21 ప్రభాతవార్త:** భారస కార్యకర్తలు, నాయకులు, కష్టపడి సైనికుల్లా పని చేయాలని నారాయణఖేడ్ ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి అన్నారు. శనివారం నారాయణఖేడ్ పట్టణంలోని సాయిబాబా ఫంక్షన్ హాల్‌లో నారాయణఖేడ్ మండల భారస కార్యకర్తరల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీలో కష్టపడి పని చేసే వారికి సముచిత గౌరవం, గుర్తింపు ఉంటుందని ఎమ్మెల్యే అన్నారు. మూడోసారి ముచ్చటగా మన ముఖ్యమంత్రి కేసీఆర్ సీఎంగా పదవి చేపట్టబోతున్నట్లు స్పష్టం చేశారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పేద ప్రజల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. అందులో భాగంగా రైతుల కొరకు రైతుబీమా, రైతుబంధు, 24 గంటల ఉచిత విద్యుత్, కేసిఆర్ కిట్, దళిత బంధు, బిసీ బందు, మైనార్టీ బందు, లాంటి ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని అన్నారు. నారాయణఖేడ్ ప్రాంతంలో గత కాంగ్రెస్ నాయకులు ఓట్లు దండుకున్నారే తప్ప ఈ ప్రాంతం అభివృద్ధి గురించి పట్టించుకోలేదని అన్నారు. తెరాస ప్రభుత్వం వచ్చిన నాటి నుంచి నారాయణఖేడ్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ఎంతో అభివృద్ధి చేశామన్నారు.రానున్న ఎన్నికల్లో భారీ మెజార్టీతో భారస పార్టీని గెలిపించాలని ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ మున్సిపల్ చైర్మన్ రుబినా నజీబ్, వైస్ చైర్మన్ పరశురాం, ఎ.ఎం.సీ వైస్ చైర్మన్ విజయ్ బుజ్జీ, మండల పార్టీ అధ్యక్షులు పరమేశ్వర్, పట్టణ అధ్యక్షులు నగేష్, జడ్పీటీసీ లక్ష్మిబాయి రవీందర్‌నాయక్, ఎంపీపీ తనయులు రమేష్‌చౌహాన్, సత్యపాల్‌రెడ్డి, మాజీ సర్పంచ్ ప్రభాకర్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

## కొత్త ప్రభాకర్‌రెడ్డి గెలుపుకోసం కృషి చేయాలి
### దుబ్బాక నియోజకవర్గ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మోహన్‌రెడ్డి



వడ్డేపల్లిలో బీఆర్ఎస్ కార్యకర్తలతో మామిడి మోహన్‌రెడ్డి

**రాయపోల్,అక్టోబర్21 ప్రభాతవార్త :** బీఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని దుబ్బాక నియోజకవర్గ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మామిడి మోహన్‌రెడ్డి, జడ్పీటీసీ లింగాయపల్లి యాదగిరి లు కార్యకర్తలకు సూచించారు. శనివారం రాయపోల్ మండల పరిధిలోని వడ్డేపల్లి బీఆర్ఎస్ కార్యకర్తలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సం దర్భంగా వారు మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారని అన్నారు. బీఆర్ఎస్ మెనిఫెస్టో చూస్తేనే కాంగ్రెస్, బిజెపిలకు వణుకు పుడుతుందన్నారు. కాంగ్రెస్, బిజెపి పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.రాబోయే ఎన్నికల్లో దుబ్బాకలో కొత్త ప్రభా కర్‌రెడ్డిని భారీ మెజారిటితో గెలిపించుకోవాలని కార్యకర్తలకు సూచించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బచ్చు చంద్రశేఖర్, రైతుబంధు మండల అధ్యక్షులు రేకుల మున్నా,ఎంపీటీసీ ప్రభాకర్,బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి ఇప్ప దయాకర్, గ్రామ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పెయింటర్ రవి, జిల్లా యువజన విభాగం నాయకులు రాజేశ్వర్‌రెడ్డి,మాజీ సర్పంచ్ చిరంజివి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ లింగం, రైతుబంధు గ్రామ అధ్యక్షులు శ్రీనివాస్, మైనార్టీ అధ్యక్షులు నైములు,నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నర్సాపూర్‌లోలో ఘనంగా సద్దుల బతుకమ్మ పండగ



పెద్దచింతకుంట గ్రామంలో బతుకమ్మ ఆటలు ఆడుతున్న ఆ గ్రామ మహిళలు తదితరులు

**నర్సాపూర్, అక్టోబర్ 21.ప్రభాతవార్త:** నర్సాపూర్ పట్టణంతో పాటు మండల పరిధిలోని గ్రామాల్లో బతుకమ్మల పండగను మహిళలు ఘనంగాజరుపుకున్నారు.ఈ సందర్భంగా నర్సాపూర్ పట్టణంలోని శివాలయం వద్ద, చిల్డ్రన్ పార్క్‌లో, పట్టణంలోని వివిద కాలనీలో ఈ బతుకమ్మలు ఉంచి మహిళలు బతుకమ్మ ఆటలను ఆడారు. బతుకమ్మలను నర్సాపూర్‌లోని రాయారవు చెరువులో నిమజ్జనం చేయడం జరిగింది. కాగా ఈ చెరువు సమీపంలో ఉన్న హనుమాన్ ఆలయంవద్ద నర్సాపూర్ మున్సిపల్ అధ్వర్యంలో బతుకమ్మలను ఉంచడానికి మరియు నిమజ్జనం చేయడా ఇకిగాను అన్ని వసతులను ఏర్పాటు చేయడం జరిగింది.ఇక్కడ మహిళలందరు గౌరమ్మకు పూజలు చేశారుఈ మేరకు శివాలయం వద్ద బతుకమ్మలను , చిల్డ్రన్ పార్క్ వద్ద ఉంచిన బతుకమ్మలను మరియు ఇతర కాలనీల్లో బతుకమ్మలను ఉంచిన మహిళలు బతుకమ్మ పాటలు పాడుతూ, బతుకమ్మ ఆటలు ఆడుతు ఎంతో ఆనందంగా సంతోషంగా జరుపుకున్నారు. అనంతరం నర్సాపూర్ పట్టణంలోని అన్నిబతుకమ్మలను రాయరావు చెరువులో విడిచిపెట్టడం జరిగింది. ఈసందర్భంగా మహిళలు పోయిరా బతుకమ్మ పొనగంటికి.. మళ్లి వచ్చెసరికి మాఇటికి అంటు గౌరమ్మ పాటలు పాడి బతుకమ్మలను నిమజ్జనం చేశారు. ఇదిలా వుండగా నర్సాపూర్ మండల పరిధిలోని పెద్దచింతకుంట, చిప్పల్‌తుర్తి, జక్కపల్లి అచ్చంపేట, గొల్లపల్లి, లింగాపూర్,తుజాల్‌పూర్ తదితర గ్రామాల్లో ఈ బతుకమ్మలను పేర్చి గ్రామంలోని చావిడీల వద్ద ప్రధాన కూడళ్ళలో బతుక్మలను ఉంచి మహిళలు పెద్ద ఎత్తున తరిలి వచ్చి బతుకమ్మ పాటలు పాడుతూ బతుకమ్మ ఆటలు ఆడుతూ గౌరమ్మ తల్లిని మనసార పూజించి గ్రామాలోని చెరువులో వదిలి పెట్టడం జరిగింది, ఈమేరకు మహిళలు అందరు సంతోషాలతో ఈ బతుకమ్మ పండగను ఘనంగా జరుకున్నారు.



మాజీ మంత్రి చంద్రశేఖర్‌రావు సమక్షంలో కాంగ్రెస్‌లో చేరుతున్న మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ లుక్మాన్

## కాంగ్రెస్‌లో చేరిన మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్

**జహీరాబాద్, అక్టోబరు 21, ప్రభాతవార్త:** జహీరాబాద్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ లుక్మాన్ తన అనుచరులతో శనివారం మాజీ మంత్రి, కాంగ్రెస్ అభ్యర్థి ఆగం చంద్రశేఖర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పట్టణంలోని ఎస్‌బిహెచ్ కాలనీలో నిర్వహించిన కార్యక్రమంలో డాక్టర్ చంద్రశేఖర్ లుక్మాన్, బిఆర్ఎస్ వార్డు అధ్యక్షులు బషీరుద్దీన్, నాయకులు సత్తార్, షామా ఖాన్, ముసాఖాన్, అక్బర్, పాషా, దశరథ్ తదితరులను కాంగ్రెస్ ఖండువా కప్పి పార్టీలోకి స్వాగతించారు. కార్యక్రమంలో కాంగ్రెస్, మైనార్టీ నాయకులు ఎంజి రాములు యాదవ్, ఖాజామియా జుబేర్, ఇస్మాయిల్, మురళీకృష్ణగౌడ్, జమీలోద్దిన్, అనంత్ నవీన్‌కుమార్, శుక్లవర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌లో చేరికలు



బిఆర్ఎస్ తీర్థం పుచ్చుకుంటున్న వివిధ పార్టీల నాయకులు

**తొగుట,అక్టోబర్ 21, ప్రభాతవారత :** అభివృద్ధి, సంక్షేమం, బిఆర్ ఎస్‌తోనే సాధ్యమని మెదక్ ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని రాంపూర్ వడ్డెర కాలనీకి చెందిన 40 మంది బిజెపి, కాంగ్రెస్ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు అయా పార్టీలకు రాజీనామాలు చేసి శనివారం ఎంపి సమక్షంలో బిఆర్ ఎస్ లో చేరారు. పార్టీలో చేరిన వారికి ఎంపి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి అహ్వానించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ వచ్చే ఎన్నికలో కాంగ్రెస్, బిజెపికి ఓటు వేస్తే చెత్తబుట్టలో వేసినట్లే అవుతుందన్నారు. పేదల కోసం నిరం తరం శ్రమిస్తున్న బిఆర్ఎస్‌కు అన్ని వర్గాల ప్రజలు అండగా నిలువాలన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు జీడిపల్లి రాంరెడ్డి, దోమల కొమురయ్య, జంగిటి బిక్షపతి, తగరం అశోక్, అనిల్, శేరిపల్లి మల్లేశం, నాగరాజు, లచ్చయ్య, నర్సింలు, కనకరాజు, వెంకటేష్, వెంకటి, స్వామి పాల్గొన్నారు..

## బిజెపిలో పలువురు చేరిక



బిజెపిలో చేరిన నాయకులతో ఎమ్మెల్యే రఘునందన్‌రావు

**రాయపోల్,అక్టోబర్21 ప్రభాతవార్త :** రాయపోల్ మండల పరిధిలోని లింగారెడ్డిపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కిష్టయ్య,నాయకులు సూర్ణ బిక్షపతి, సూర్ణ శ్రీనివాస్‌లు బిజెపి పార్టీలో చేరారు.వారికి శనివారం దుబ్బాక ఎమ్మెల్యే మాధవనేని రఘునందన్‌రావు బిజెపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బిజెపితోనే గ్రామా ల అభివృద్ధి సాధ్యమన్నారు.దుబ్బాకలో బిజెపి పార్టీ ఘన విజయం సాధిస్తుందన్నారు..కార్యకమంలో రాయపోల్ మాజీ సర్పంచ్ సింగరబోయిన స్వామి,మన్నె ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## విడాకుల చట్టాలపై ప్రజలకు అవగాహన

**నర్సాపూర్, అక్టోబర్ 21 .ప్రభాతవార్త:** గ్రామీణ ప్రాంతంలో పెద్దల సమక్షంలో నోటరీలు, బాండ్ పేపర్ల పైన తెల్ల కాగితాల పైన రాసుకున్న విడాకుల ఒప్పంద పత్రాలు చట్టరిత్యా చెల్లవని నర్సాపూర్ కోర్టు జూనియర్ సివిల్ జడ్జి న్యాయమూరి కె.అనిత పేర్కొన్నారు. శనివారం మండల్‌లీగల్ సర్విస్ కమిటీ నర్సాపూర్ అధ్వర్యంలో నర్సాపూర్ కోర్టులో న్యాయవిజ్ఞాన అవగాహన సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గోన్న జూనియర్ సివిల్ జడ్జి న్యాయమూరి_కె.అనిత మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో బార్య భర్తల మధ్య వివాదాలు తలెత్తినప్పుడు కొంత మంది పెద్దల సమక్షంలో నోటరీలు బాండ్ పేపర్లపై తెల్లకాగితాల పై విడాకుల ఒప్పంద పత్రాలు రాసి ఇరువురి దంపతలకు పంచాయతీ చెప్పివిడాకులు ఇప్పిస్తున్నారని అన్నారు. ఎవరైన దంపతులు విడాకులు తీసుకోవాలని అనుకుంటే సంబంధిత న్యాయ స్థానాల ద్వార చట్టరిత్యా విడాకులు తీసుకోవాలని ఆమె సూచించారు.తద్వార భవిష్యత్తులో ఇరువురికి చట్ట బద్దంగా వివాదాలు తలెత్తకుండా ఉంటాయన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో చట్టవిరుద్దంగా దంపతులకు వారివారి అబిప్రాయాలకు విరుద్దంగా ఇరువురిని ఒత్తడికి గురి చేసి ప్రేరేపించి నోటరీలు ద్వార, బాండ్ పేపర్ల ద్వార తెల్లకాగితాల ద్వార విడాకుల ఒప్పంద పత్రాలను రాయించి విడాకులు ఇప్పించే ప్రయత్నం చేస్తె చట్టరిత్యా శిక్షించబడతారని తెలిపారు. అనంతరం మండల్ లీగల్ సర్విస్ బెంచ్ ద్వార పలు పిఎల్‌సి కేసులల్లో ఒక్కోరికి రెండు లక్షల చొప్పున బాధితులకు నేరానికి పాల్పడ్డ వ్యక్తుల ద్వార నష్ట పరిహారాన్ని చెల్లిస్తు మిగతా డబ్బులను మరో వాయిదాల లో చెల్లిస్తామని చెప్పడంతో ఈ కేసులను పరిష్కారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలోనర్సాపూర్ కోర్టు జూనియర్ సివిల్ జడ్జి న్యాయమూర్తి కె.అనిత తో పాటు లీగల్ సర్విస్ న్యాయవాది స్వరూపరాణి,న్యాయవాదులు, రాజునాయక్,ఎ. శ్రీనివాస్,ఇంచార్జీ సూపరిండెంట్ టి.వెంకటేశ్వర్లు, లీగల్ సర్విస్ సిబ్బంది.కోర్టు సిబ్బంది, గ్రామీణ ప్రాంత ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వెల్దుర్తి బస్టాండ్‌ను పరిశీలించిన సంగారెడ్డి ఆర్టీసీ డిప్యూటీ ఈఈ మనోహర్

**వెల్దుర్తి, అక్టోబర్21 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన వెల్దుర్తిలో ఆర్టీసీ బస్టాండ్‌లో కనీస సౌకర్యాలు కల్పిస్తామని, ప్రహారీ గోడ నిర్మిస్తామని సంగారెడ్డి ఆర్టీసీ డిప్యూటీ ఈఈ మనోహర్, మెదక్, నర్సాపూర్ డిపోల అధికారులు ఆర్ఎస్. రాథోడ్‌లు అన్నారు. శనివారం బస్టాండ్ వద్దస్థల పరిశీలన చేశారు. బస్టాండ్‌కు నలువైపులా కంపౌండ్ వాల్ నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయని తెలిపారు. మరుగుదొడ్లు, వాటర్ ట్యాంక్ నిర్మాణం, ప్రయాణికులు కూర్చోడానికి బెంచీలు ఏర్పాటు చేస్తామన్నారు. ఆర్టీసీ పరిధిలో ఉన్న స్థలాలను ఇతరులు ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. త్వరలోనే పనులు ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి బలరాంరెడ్డి, అంబేద్కర్ యుజవన నాయకులు అశోక్ తదితరులు పాల్గొన్నారు.



బస్టాండ్‌ను పరిశీలిస్తున్న ఆర్టీసీ అధికారులు